మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి

బుధవారం 14 ఫిబ్రవరి 2024 పేజీలు 8

# మార్కెట్ యార్డ్‌లో..
# రైతుల కన్నెర్ర

## - గిట్టుబాటు ధరపై నిరసన



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** కష్టబడి పండించిన వేరుశనగ పంటకు మద్దతు ధర ఇవ్వడం లేదు అని రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మహబూబ్ నగర్ మార్కెట్ యార్డ్‌లో వేరుశనగ రైతులు పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. అధికారులు, వ్యాపారస్తులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ వేరుశనగ క్వింటాల్‌కు రూ. 7500 నుండి 8000 వరకు ధర పలికేదని అయితే మార్కెట్‌లో వ్యాపార్థులు ఇష్టారాజ్యాంగా వ్యవహరించి గిట్టుబాటు ధర ఇవ్వకుండా క్వింటాల్‌కు 5000 వేల రూపాయలకే కొనుగోలు చేస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు కారణం ఇక్కడి మార్కెట్‌లోని వ్యాపార్థులు

మిగతా 2లో



# 20 నుండి విజయసంకల్ప యాత్ర

## - ప్రజల దృష్టి మళ్ళించేందుకే టిఆర్‌యస్, కాంగ్రెస్ జల డ్రామాలు
## - బిజెపి జాతీయ ఉపాధ్యాక్షురాలు డికె అరుణ



**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నేరవేర్చకుండా ప్రజల దృష్టి మళ్ళించేందుకే కాంగ్రెస్, టిఆర్‌యస్‌లు జల డ్రామాలు ఆడుతున్నాయి అని బిజెపి జాతీయ ఉపాధ్యాక్షురాలు డికె అరుణ విమర్శించారు. ఈ రెండు పార్టీల దగాకోరు విధానాలు ప్రజలకు కొత్తేమి కాదు అన్నారు. మంగళవారం సాయంత్రం జిల్లా బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డికె అరుణ మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడి హాయాంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని, తిరిగి మరోసారి మోడి ప్రభుత్వం రావడం ఖాయం అన్నారు. బిజెపి అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు ప్రతిపక్షాల పనితీరును ఎండ కట్టేందుకు కోసం బిజెపి అధ్వర్యంలో ఈ నెల 20వ తేదీ నుండి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలనో విజయ్ సంకల్ప యాత్ర

మిగతా 2లో

### సమయపాలన పాటించకపోతే
# చర్యలు తప్పవు

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**మద్దూర్ మేజర్‌న్యూస్:** సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష హెచ్చరించారు. మంగళవారం ఆయన మద్దూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మద్దూరు ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో పని చేస్తున్న ఏ ఎన్ ఎం, సెకండ్ ఏఎన్‌ఎంలు సమయ పాలన పాటించడం లేదనే ఫిర్యాదులు తన దృష్టికి వచ్చాయని, ఇకపై అదే మళ్ళీపునరావృతమైనా, సిబ్బంది పనితీరు మారక పోయినా శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని అక్కడి మెడికల్ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. మద్దూరు పరిధిలోని మొత్తం 11సబ్ సెంటర్లలో 14 మంది ఏఎన్‌ఎంలు ఎన్ని సంవత్సరాల నుంచిపనిచేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అందరూ చాలా అనుభవం కలిగిన సిబ్బంది ఉన్నా.. వైద్య సేవల పరంగా అనుకున్నంత పని జరగడంలేదని కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. కొందరు ఉదయం వచ్చి మధ్యాహ్నానికే ఇళ్లకు వెళ్ళిపోతున్నారన్నారు. ఇకపై వైద్యులు, సూపర్ వైజర్లు, ఏఎన్‌ఎంలు, ఇతర సిబ్బంది కచ్చితంగా సమయపాలన పాటించాలని ఆయన ఆదేశించారు. ఏఎన్ ఎం ల పనితీరును క్షేత్రస్థాయిలో సూపర్ వైజర్లు పర్యవేక్షించాలన్నారు. గ్రామాల వారీగా ఏఎన్‌సీ నమోదు ను అడిగి తెలుసుకున్నారు. గర్భిణీలకు వైద్య పరీక్షల కోసం 102 వాహనం అందుబాటులో ఉంటుందా అని, ఏమైనా ఇబ్బందులు ఉంటే చెప్పాలని ఏఎన్‌ఎంలను అడిగారు. ప్రతి నెలలో ఎన్ని కాన్పులు జరుగుతున్నాయి?.. గర్భిణీలను కాన్పుల కోసం ఏఆసుపత్రికి పంపిస్తున్నారని

మిగతా 2లో



# రైస్ మిల్లరా..
# ప్రభుత్వ పంతులా..

- నిబంధనలు గాలికి... ప్రైవేటు వ్యవహారాల్లో బిజీ బిజీ.. బడికి ఎగనామం
- రేషన్ బియ్యం దందా చేస్తు దొరికిపోయిన వైనం
- దర్జాగా రైస్ మిల్ యజమానిగా కలెక్టర్ సమావేశానికి హాజరు
- ముక్కుపై వేలేసుకుంటున్న ప్రభుత్వ ఉద్యోగులు, రైస్ మిల్లర్లు



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఉద్యోగి అయ్యుండి ప్రైవేటుగా వ్యాపారాలు ఇతర దందాల్లో పాల్గొనకూడదు. అది అటుంచితే, ఏకంగా వీపనగండ్ల మండలంలోని ఓ గ్రామంలో తన కుటుంబ సభ్యుల పేరుతో రెండు రైస్ మిల్లులను ఏర్పాటు చేశాడు. అందరికంటే తాను తక్కువేమీ కాదు అంటూ గత నాలుగు నెలల క్రితం తన కుటుంబ సభ్యుల పేరున ఉన్న రైస్ మిల్లులో రేషన్ బియ్యం రీసైక్లింగ్ దందా నిర్వహిస్తు అడ్డంగా పోలీసులకు దొరికిపోయాడు. టాస్క్‌ఫోర్స్ పోలీసులు, సివిల్ సప్లయ్ అధికారుల ఫిర్యాదు మేరకు వీపనగండ్ల పోలీస్ స్టేషన్‌లో కేసు కూడా నమోదు అయ్యింది. సివిల్ సప్లయ్ శాఖలో ఉన్న కొన్ని లోసుగుల ఆధారంగా ఆ శాఖ అధికారులపై ప్రజాప్రతినిధులతో ఒత్తిడి తెచ్చి కేసు నమోదైన రైస్ మిల్లును అతనికి సంబంధించిన మరో మిల్లు కు కస్టోడియన్ కం వర్కింగ్ కోసం అనుమతి తీసుకున్నాడు. ప్రభుత్వం రైతుల నుండి వరి ధాన్యం కొనుగోలు చేసి మర ఆడించి తిరిగి ప్రభుత్వానికి ఇచ్చేందుకు రెండు రైస్ మిల్లులకు వేలకొద్ది బస్తాల వరి ధాన్యం ఇచ్చినప్పటికీ అట్టి ధాన్యాన్ని అక్రమంగా ఇతర రాష్ట్రాలకు తరలించి కోట్ల రూపాయలను వెనకేసుకున్న ప్రభుత్వ పంతులు అటు ఎఫ్‌సీఐకి, ఇటు సివిల్ సప్లయ్ కార్పోరేషన్‌లకు బియ్యం సకాలంలో అందించకపోవడంతో సివిల్ సప్లయ్ డిపార్ట్‌మెంట్ శాఖ అధికారులు డిఫాల్టర్ లిస్టులో ఆ రెండు రైస్ మిల్లులను ఉంచారు. రాష్ట్రంలోని రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి ఇవ్వాల్సిన బియ్యాన్ని వెంటనే అందించాలని రైస్ మిల్లర్లపై ఒత్తిడి తెస్తున్న సందర్భంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఈనెల 7వ తేదీన ఐడివోసి కార్యాలయంలో జిల్లాలో బియ్యం ఇవ్వలేని రైస్ మిల్లర్ల జాబితాలో ఉన్న వారితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏకంగా ప్రభుత్వ పంతులు హాజరు కావడంపై ప్రభుత్వ శాఖలలోని వివిధ విభాగాలలో పని చేసే ఉద్యోగులు, రైస్ మిల్లర్లు అవాక్కయ్యారు. ఏకంగా ప్రభుత్వ ఉపాధ్యాయుడై ఉండి రైస్ మిల్లర్ హెూదాలో కలెక్టర్ మీటింగ్‌కు హాజరు కావడం ఏంటి అని ముక్కుపై వేలేసుకున్నారు. ఒక కలెక్టర్ స్థాయి అధికారి ముందే ఇలాంటి తప్పిదాలు జరిగితే సాధారణ అధికారులను ఆ రైస్ మిల్లర్ (ప్రభుత్వ ఉపాధ్యాయుడు ) ఇక లెక్క

మిగతా 2లో

## రైతుల కన్నెర్ర

(మొదటిపేజీ తరువాయి)

సిండికేట్‌గా మారడమే అని విమర్శించారు. గతంలో తమ కల్లాల వద్దకే వ్యాపార్థులు వచ్చి ఎలాంటి కమీషన్ తీసుకోకుండా ఆశించిన మేరకు మద్దతు ధరతో కొనుగోలు చేసేవారు అన్నారు. అయితే ఇప్పుడు తాము కష్టాలు బడి మార్కెట్ యాడ్‌కు వేరుశేనగ పంటలు తెస్తే వాపారస్తులు కుమ్ముకై ధరలు తగ్గించడం సమంజసం కాదన్నారు. దళారి వ్యవస్థ కొనసాగుతుండడం వల్ల రైతులు ఇక్కట్లకు గురౌతున్నారు అని పలవురు విమర్శించారు. గిట్టుబాటు ధర కల్పించే వరకు నిరసన తెలుపుతూనే ఉంటాము అని వారు పేర్కొన్నారు. రైతుల నిరసనతో మార్కెట్ యార్డ్‌లో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.

## 20 నుండి విజయసంకల్ప యాత్ర

(మొదటిపేజీ తరువాయి)

జరుగుతుంది అన్నారు. మక్తల్ నుండి కృష్ణ మండలంలో కృష్ణానది పరివాహక ప్రాంతంనుండి ఈయాత్ర ప్రారంభంమై 11 రోజులపాటు కొనసాగుతుంద న్నారు. ఈయాత్రలో భాగంగా మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, నల్గోండ పార్ల మెంట్ నియోజకవర్గాలను కవర్ చేస్తూ మొత్తం 20 అసెంబ్లీ నియోజకవర్గాల్లో యాత్ర జరిగేలా పార్టీ చర్యలు తీసుకొంటుందన్నారు. గత టిఆర్‌యస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి అరాచకలపై బిజెపి ఎనలేని పోరాటం చేసింది అన్నారు. అయితే ఈ సారి ఎన్నికల్లో పోరాటం మేము చేస్తే లబ్ధిపొందింది మా త్రం కాంగ్రెస్ అని ఆమే విమర్శించిందన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా లోని సాగునీటి ప్రాజెక్టులపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవలన్నారు. ముఖ్యం గా సిఎం రేవంత్ రెడ్డి ఈ ప్రాంతం నివాసి కాబట్టి ప్రాజెక్టులపై చర్యలు తీసుకొని అవి సకాలంలో పూర్తి అయ్యేలా చూడాలని కోరారు. కొడంగల్ అభివృద్ధి అథారిటీ ఒక్కటే కాదని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాలు బాగుపడేలా ప్రణాళికలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు వాగ్దానం చేసిన మాదిరిగా ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు ఎపి జితేందర్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మజా రెడ్డి, రాష్ట్ర నాయకులు నాగురావు నామాజీ, శ్రీవర్ధన్ రెడ్డి, జిల్లా బిజెపి అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మహబూబ్‌నగర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఎపి మిథున్ రెడ్డి, అచ్చుగళ్ళ అంజయ్య, గద్వాల జిల్లా అధ్యక్షుడు రాంచంద్రారెడ్డి పాల్గొన్నారు.

## రైస్ మిల్లరా.. ప్రభుత్వ పంతులా..

(మొదటిపేజీ తరువాయి)

చేస్తాడా అంటూ ప్రశ్నించుకుంటున్నారు. మీటింగ్‌కు హాజరు కావడం అటుంచితే, సమావేశంలో కలెక్టర్ ను ప్రభుత్వ ఉపాధ్యాయుడు పెండింగ్‌లో ఉన్న ఏసీకే లలో ఒకటి సివిల్ సప్లయ్ కార్పోరేషన్‌కు ఒకటి, ఎఫ్‌సీఐ కి ఒకటి ఇచ్చే విధంగా అనుమతులు ఇవ్వాలని కలెక్టర్‌ను కోరడం కొసమెరుపు. అందుకు కలెక్టర్ ఒప్పుకోలేదు. నిబంధనలకు విరుద్ధంగా కలెక్టర్ సమావేశానికి హాజరైన ప్రభుత్వ పంతులుపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

## చర్యలు తప్పవు

(మొదటిపేజీ తరువాయి)

ప్రశ్నించారు. హై రిస్క్ కేసుల విషయంలో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. బర్త్ ప్లాన్ ఎలా చేస్తున్నారని, ప్రణాళిక ప్రకారమే చేయాలన్నారు. గర్భిణీల నమోదు తో పాటు కాన్పు జరిగే వరకు వారికి ప్రభుత్వ పరంగా అందించిన వైద్య సేవల వివరాలన్నీ రికార్డులో ఉండాలన్నారు. ఇమినైజేషన్ వంద శాతం పూర్తి చేయాలన్నారు. మండలంలోని దమ్ గాన్‌పూర్, రెనివట్ల గ్రామాలకు చెందిన గర్భిణీలకు ప్రైవేటు డెలివరీలు ఎందుకు అయ్యాయని, ప్రైవేట్ డెలివరీల వివరాలు ఇవ్వాలని ఆదేశించారు. పల్లెర్ల, పెదిరిపాడు గ్రామాలకు సంబంధించి గత నెల ఎన్ని డెలివరీలు అయ్యాయని, ఈ నెలలో ఎన్ని ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ప్రైవేటు డెలివరీలకు ఆస్కారం ఇవ్వకుండా ప్రభుత్వ ఆసుపత్రులలోనే కాన్పులు చేసుకునేలా గర్భిణీలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఎన్‌సిడి కార్యక్రమంలో ఏఏ టెస్టులు చేస్తున్నారని, ఎన్‌సిడి ఎంత వరకు వచ్చిందన్నారు. ఎన్‌సిడిలో బి.పి. షుగర్ టెస్టులు చేసిన తర్వాత పేషంట్ల ట్రీట్మెంట్ బుక్‌లో అన్ని వివరాలను నమోదు చేయాలని చెప్పారు. మండలంలోని అన్ని పాఠశాలల్లో ఆర్ బిఎస్‌కే కార్యక్రమం కొనసాగుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజలకు నమ్మకం కలిగించేలా వైద్య సిబ్బంది తమ పనితీరును మెరుగుపరచుకోవాలని సూచించారు. మెడికల్ ఆఫీసర్లు, సూపర్ వైజర్లు, ఏఎన్‌ఎంలు, ఆస్పత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## శ్రీ కురుమూర్తి స్వామి హుండీ లెక్కింపు



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి హుండీనీ మంగళ వారం లెక్కించారు. స్వామిని దర్శించుకునేందుకు తరలివచ్చిన భక్తజనం కానుకల రూపేనా హుండీలో వేసిన నగదును ఆలయ ఈవో మదనేశ్వర్ రెడ్డి, ఆలయ ధర్మాదాయ శాఖ పర్యవేక్షకులు మదన్ కుమార్ సమక్షంలో హుండీ నీ లెక్కించగా రూ 13.05.790.ల ఆదాయం రావడం జరిగిందని వారు తెలిపారు. కార్యక్రమంలో అర్చకులు, సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ సైన్స్ ఫెయిర్ కు జిల్లా నుంచి 6 ప్రదర్శనలు ఎంపిక

**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** జనవరి ఒకటవ తేదీ నుండి18 వ తేదీ వరకు ఆన్లైన్లో నిర్వహించిన ఇన్స్పైర్ జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌కు నాగర్‌కర్నూలు జిల్లా నుంచి 6 ప్రదర్శనలు రాష్ట్రస్థాయికి ఎంపిక అయ్యాయని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన విద్యార్థులను మరియు గైడ్ టీచర్లను జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు, జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి లు ప్రత్యేకంగా అభినందించారు. 1. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తూడుకుర్తి విద్యార్థిని అనిత రూపొందించిన వీడర్ టూల్ మిషన్ 2. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఐతోల్ విద్యార్థిని సంధ్య రూపొందించిన ఆటోమెటిక్ రోడ్ రిఫ్లెక్టర్ లైట్ 3. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నాగర్ కర్నూల్ విద్యార్థిని మీన రూపొందించిన అడ్వాన్స్ సెక్యూరిటీ అండ్ ఆటోమేషన్ మెట్రో ట్రైన్ 4. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల అచ్చంపేట విద్యార్థిని అంజలి రూపొందించిన పేషంట్ అండ్ హ్యాండ్ క్యాప్డ్ పీపుల్ లిఫ్ట్ అండ్ ట్రాన్స్ఫర్ చైర్ 5. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిరసవాడ విద్యార్థిని హరియాక్ష రూపొందించిన మల్టీ యూజ్ ఫుల్ టూల్ ఫర్ అన్ కమ్యూనికేటెడ్ పీపుల్ 6. సంఘమిత్ర పాఠశాల నాగర్ కర్నూల్ విద్యార్థిని కరుణ రూపొందించిన డస్ట్ ఫ్రీ డస్టర్ అనే ప్రదర్శనలు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాయన్నారు. రాష్ట్రస్థాయి తేదీలను తర్వాత ప్రకటిస్తారని జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి తెలిపారు.

## కొండ విశ్వేశ్వర్ రెడ్డి సుడిగాలి పర్యటన



**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్ :** మంగళవారం మాజీ %వీూ% పర్యటన చేశారు మొదటగా మండల కేంద్రం లో బీజేపీ మండల పార్టీ కార్యాలయం లో కార్యకర్తలతో సమావేశం లో కొండ మాట్లాడుతు నరేంద్ర మోదీ ప్రభుత్వం చేసిన పనులు ఈసారి పార్లమెంట్‌లో 400 కు పైగా బీజేపీ సీట్లు గెలిస్తే అందులో చేవెళ్ల మొదటి స్థానంలో ఉండాలని అవిదంగా కార్యకర్తలు గట్టిగ కష్టపడాలని కోరారు అనంతరం కమతం నిరంజన్ రెడ్డి ఇటీవల స్వర్గస్థులైనందున వారి ఇంటికి వెళ్లి ఫోటో కు పుష్పంజలి గటించారు కుటుంబ సభ్యులనుకు మనో దైర్యన్ని ఇచ్చారు ఈ కార్యక్రమం లో పరిగి నియోజకవర్గ యూవ నేత మిట్ట పరమేశ్వర రెడ్డి. బీజేపీ మండల అధ్యక్షులు కుర్వ కృష్ణ.గండెడ్ మండల అధ్యక్షులు ప్రభు నాయక్. పవన్. విక్కీ వికాస్. ఈశ్వర్. అనంతయ్య. శివ రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ సహజమే : డిపో మేనేజర్ సయ్యద్ వాసిఫ్



**తిమ్మాజీపేట మేజర్ న్యూస్ :** ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమేనని మద్యం గోదాం డిపో మేనేజర్ సయ్యద్ అబ్దుల్ వాసే అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఉన్న మద్యం డిపోలో అన్ స్కిల్ వర్కర్ గా పని చేసిన శాంతయ్య పదవీ విరమణ వీడ్కోలు సందర్భంగా డిపోలో ఆయనను పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది హనుమంతు మధు విజయలక్ష్మి భీమమ్మ ప్రశాంతి ఇలియాస్ వేణు వెంకటస్వామి శివరములు వెంకటయ్య లక్ష్మయ్య హమాలీలు నాగయ్య మధు కిరణ్ వెంకటయ్య గురువయ్య శేఖర్ తదితరులు వున్నారు.

## జిల్లా నూతన అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బాధ్యతలు చేపట్టిన మొహమ్మద్ అసదుల్లా



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్. తిరుపతి రావు స్థానంలో మంగళవారం మొహమ్మద్ అసదుల్లా జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ)గా బాధ్యతలు స్వీకరించా రు. ముందుగా అదనపు కలెక్టర్‌కు ఎ.ఒ. భానుప్రకాష్ పూల మొక్కను అందించి స్వాగతం పలికారు. అనంతరం కొత్తగా బాధ్యతలు చేపట్టిన మొహమ్మద్ అసదుల్ల అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. అదనపు కలెక్టర్‌గా పనిచేసిన ఎస్. తిరుపతి రావు కొత్తగా వచ్చిన అదనపు కలెక్టర్ రెవెన్యూ కు బాధ్యతలు అప్పగించి కూర్చోబెట్టారు.

## వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో విస్తృత ఉపన్యాసం



**మహబూబ్‌నగర్ విద్యావిభాగం మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విస్తృత ఉపన్యాస కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డా. విజయ్ కుమార్ మాట్లాడుతూ, మానవ మనుగడ, వృక్షాల్లో జరిగే కిరణ జన్య సంయోగ క్రియ ద్వారానే సాధ్యమవుతుందని, పర్యావరణ పరిరక్షణకు మరియు పరిసరాలలోని కాలుష్య నివారణకు మొక్కల్లో జరిగే కిరణ జన్య సంయోగ క్రియ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఎంవీఎస్ డిగ్రీ కళాశాలకు చెందిన వృక్షశాస్త్ర విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎల్ రమేష్ కుమార్ కిరణ జన్య సంయోగ క్రియ విశిష్టతను మరియు సి3 వలయంలో జరిగే జీవ రసాయన చర్యలను బిఎస్సి లైఫ్ సైన్సెస్ ద్వితీయ సంవత్సర విద్యార్థినులకు వివరించారు. ఈ కార్యక్రమానికి 150 కి పైగా విద్యార్థినిలు పాల్గొన్నారు. కార్యక్రమంలో వృక్షశాస్త్ర విభాగాలు పతి అమీనా ముంతాజ్ జహాన్ మరియు అధ్యాపకులు కే సుధీర్ ,శ్రీవాణి, శ్వేతారాణి, త్రివేణి, ప్రవళిక పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల పండుగ



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రం లోని ఇస్రంపల్లి గ్రామంలో మంగళవారం ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు. పూజ అనంతరం, వేదమంత్రాలతో, భజన సంకీర్తనలతో బోనాల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇశ్రంపల్లి మహిళలు, యువకులు, రైతులు, రాఘవేందర్ రెడ్డి, కురువ మన్యం, చంద్రయ్య, సలాం పాష ,మాలాన్ సాబ్, కృష్ణయ్యా ,తదితరులు పాల్గొన్నారు.

## అగ్నివీర్‌కు ఎంపికైన విద్యార్థి



**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** జిల్లా పరిధిలో గల ప్రభుత్వ కళాశాల బాలికల వసతి గృహం నందు డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న హెచ్ సునీత అగ్ని వీర్ మహిళా పోలీస్ విభాగం నందు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి రవి నాయక్ ,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అనితను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాలఅభివృద్ధి శాఖ ఉపసంచాలకులు వి. పాండు, వసతి గృహ సంక్షేమ అధికారి స్వప్న ప్రియ పాల్గొన్నారు.

## ఘనంగా రేణుకఎల్లమ్మ బోనాల పండుగ

**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండలంలోని వివిధ గ్రామాలలో వెలసిన గ్రామ దేవత రేణుక అమ్మవారికి ఆయ గ్రామపెద్దల ఆధ్వర్యంలో మంగళవారం బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా ఆడపడచులంతా హాజరై కుటుంబ సమేతంగా అమ్మ వారికి బోనమెత్తి నైవేద్యం సమర్పించారు. తమ గ్రామం లో ప్రజలు, పశు పక్షాదులు ఆరోగ్యాంగా సల్లంగా ఉండాలని,వర్షాలు మెండుగా కురిసి పంటలు మంచిగా పండాలని అమ్మవారికి మొక్కుకున్నారు. ఏడాది వరకు తాము అభివృద్ధి చెందితే మళ్ళీ బోనమెత్తి తమ మొక్కులు తీర్చుకుంటామని కోరారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు ప్రజలు, పాల్గొన్నారు.

## 18న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన

**నారాయణపేట మేజర్‌న్యూస్:** 18న కోస్గికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్న సందర్భంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా అధికారులకు కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో మాట్లాడుతూ ఈనెల 18న కోస్గి పట్టణంలోని పలు ప్రారంభోత్సవాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరైతున్నందున అధికారులుఅన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఫంక్షన్ హాల్‌లో వెయ్యిమంది కూర్చోవడానికి వీలుగా ఏర్పాటు చేయాలన్నారు. బహిరంగసభ ద్వారా ముఖ్యమంత్రి పాల్గొని ఈ కార్యక్రమానికి భోజన ఏర్పాట్లు, త్రాగునీరు ఇతర సదుపాయాలు కల్పించాలన్నారు. ఆర్అండ్ బిశాఖ, మున్సిపాలిటీ ప్రత్యేక శ్రద్ధ వహించి అన్ని శాఖల అధికారులు ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలన్నారు. అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, అశోక్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.

## 2 లక్షల 50 వేలు ఎల్వోసీ అందజేసిన ఎమ్మెల్యే



**గోపాలపేట మేజర్ న్యూస్:** గోపాలపేట మండల కేంద్రా నికి చెందిన సంజీవ్ కుమార్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని తెలిసి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రెండు లక్షల 50 వేలు ఎల్ఓసిని కుటుంబ సభ్యులకు అందజేశారు ఆస్పత్రి అత్యవసర సేవలపై తక్షణమే స్పందిస్తున్న ఎమ్మెల్యే ప్రమాద ఇతర బాధితుల వైద్య సేవలు అందించడంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి తక్షణమే స్పందిస్తున్నాడు కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## కొనసాగుతున్న ఆడిటింగ్

**వనపర్తి విద్యా విభాగం, మేజర్ న్యూస్:** పురపాలిక వ్యవస్థలో అక్రమా లపై కౌన్సిల్ సభ్యులు పరోక్షంగా విమర్శలు, ప్రతి విమర్శలు జరుగుతున్నాయి గానీ, మున్సిపల్ వ్యవస్థను గాడిలో పెట్టడంలో విఫలమవుతున్నారు. 2021- 2022 ఆర్థిక సంవత్సరం ఆడిటింగ్ కొనసాగిన నేపథ్యంలో రెవెన్యూ విభాగంలో 20 లక్షలకు పైగా అవినీతి జరిగినట్లు అప్పటి ఆడిట్ అధికారులు నిర్ధారించి నివేదిక సమర్పించిన విషయం తెలిసిందే. కానీ పన్నువసూల్లో అధికారుల అలసత్వం వల్ల మున్సిపల్ ఆదాయానికి పూర్తిగా గండి పడింది. ఆర్థిక సంవత్సరం ముగిసే సరికి వేగం పెంచి వసూలు చేస్తున్నారని అనే మాటేకానీ ఎలాంటి ముందస్తు ప్రణాళికలు రూపొందించకుండా అధికారులు, అవుట్ సోర్సింగ్ సిబ్బంది మాత్రం కలెక్షన్లకు వెళ్లి వారి వ్యక్తిగత పనులు చేసుకుంటున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. మున్సిపాలిటీకి ఆదాయం సమకూర్చడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. గత సంవత్సరంలో ఆడిటింగ్ నివేదికలో అవినీతి పాల్పడ్డ సిబ్బంది, ఎత్తుకు పైఎత్తులు ప్రయత్నాలు చేసి వారికి అనుకూలంగా ఉన్న నాయకులతో మాట్లాడించే ప్రయత్నం చేసి విఫలమయ్యారు. కానీ ఉన్నతాధికారులు స్పందించి అవినీతిపరులకు షోకాజ్ నోటీసులు ఇవ్వడంతో పాటుగా అమౌంట్ రికవరీ చేశారు. అందులో కొందరు ఇప్పటివరకు అమౌంట్ ఇవ్వలేదని కూడా విశ్వసనీయ సమాచారం. ప్రస్తుతం జరుగుతున్న ఆడిటింగ్ కొనసాగిస్తునట్లు అధికారి యూసుఫ్ హైమద్ ,టీం సభ్యులు శిల్ప, సుజాతలు రెవెన్యూ విభాగంగా రికార్డును విస్తృతంగా తనిఖీ చేస్తూ, ఎలాంటి చిన్న తప్పులు ఉన్నా కూడా ఉపేక్షించేది లేదని అవినీతిపరులపై పూర్తి నివేదిక ఉన్న అధికారుల దృష్టికి తీసుకెళ్తామని వారు పేర్కొన్నారు.

## కార్మికుల సమ్మె విజయవంతం చేయాలని పోస్టర్ విడుదల



**గోపాలపేట మేజర్‌న్యూస్:** ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ ను విజయవంతం చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బస్టాండ్ దగ్గర కార్మికులు పోస్టల్ విడుదల చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు ఆంజనేయులు మాట్లాడుతూ కార్మికులకు రైతులకు కూలీలకు ప్రజలకు వ్యతిరేకంగా నరేంద్ర మోడీ పరిపాలన కొనసాగుతుందని గత పది సంవత్సరాలుగా నరేంద్ర మోడీ కార్పొరేట్ సంస్థలకు దాదాపు 11 లక్షల కోట్ల రూపాయలు కార్పొరేట్ టాక్స్ మాఫీ చేశారని 15 లక్షల కోట్ల రూపాయలు బ్యాంకులకు కార్పొరేటర్ కంపెనీ యజమానులు కట్టలేదని మాఫీ చేశారని గుర్తు చేశారు పెట్రోల్ 60 రూపాయల నుండి 110 రూపాయలకు పెంచారని దీనిని తగ్గించాలని డిమాండ్ చేశారు సిఐటియు నాయకులు మద్దిలేటి కెవిపిఎస్ జిల్లా నాయకులు వైఎస్ సుధాకర్ ఆటో డ్రైవర్లు యూనియన్ నాయకులు బాలాజీ ప్రవీణ్ వీరబాబు రామకృష్ణ శివుడు మన్యం ఉదయ్ చందు రమేష్ తదితరులున్నారు.

## నల్గొండ తరలిన మండల బిఅర్‌యస్ నాయకులు



**రేవల్లి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర రైతుల యొక్క ప్రయోజనాలను ఢిల్లీకి తాకట్టు పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఛలో నల్గొండ బహిరంగ సభకు మండల బిఅర్‌యస్ నాయకులు ఎంపీపీ సేనాపతి అద్వేయంలో భారీగా తరలి వెళ్లారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడినప్పటి నుండి పది సంవత్సరాలుగా కె.సి.అర్ ప్రాజెక్టుల హక్కులు కాపాడి రైతులకు న్యాయం చేశారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండు నెలల్లో కృష్ణా జలాల హక్కులు కృష్ణా రివర్ బోర్డ్ కు అప్పజెప్పి రైతులను నిలువునా మోసం చేసిందని, అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాన్ని ఎండగట్టడానికి కెసిఆర్ అధ్యక్షత నా బిఅర్‌యస్ పార్టీ భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసిందని అన్నారు. ఎంపీపీ వెంట శివరాం రెడ్డి, భాస్కర్ రెడ్డి, రమేష్, బిఅర్‌యస్ నాయకుల 60 మంది వెళ్ళారు.

# నల్లగొండ సభకు తరలిన బిఆర్ఎస్ నాయకులు

### : బస్సులను జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



**గద్వాల మేజర్‌న్యూస్:** బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ పిలుపుమేరకు కాంగ్రెస్ ప్రభుత్వం కృష్ణా జలాల నిర్వహణ బాధ్యత కృష్ణ రివర్ మేనేజ్మెంట్ బోర్డ్‌కు అప్పగించడాన్ని నిరసిస్తూ నల్గొండ జిల్లాలో జరగబోయే బహిరంగ సభకు గద్వాల ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షుడు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం నుండి వేలాదిమంది ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు నాయకులు బస్సులలో బయలుదేరడం జరిగింది. ఎమ్మెల్యే కూడా కార్యకర్తలతో కలిసి బస్సులో నల్గొండ సభకు ప్రయాణించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో రాష్ట్ర లో పదేళ్ల కెసిఆర్ పాలనలో సుభిక్షంగా ప్రజలందరికీ అన్ని సంక్షేమ పథకాలు అందించడం జరిగింది. అదేవిధంగా ముఖ్యంగా రైతాంగానికి నీరు కరెంటు అందించిన ఏకైక నాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే వారి కృష్ణ జిల్లా ప్రాజెక్ట్ కేంద్ర ప్రభుత్వానికి అప్పగించడం జరిగింది. దీనివల్ల రైతాంగానికి సాగునీరు తాగునీరు ఇబ్బందులను ఎదుర్కొనే పరిస్థితి వస్తుందని ముఖ్యంగా ఉమ్మడి నల్లగొండ మహబూబ్నగర్ ఖమ్మం జిల్లాలలో రైతులకు పెద్ద ఎత్తున నీటి సమస్య ఎదుర్కొనే పరిస్థితి వస్తుందని కెసిఆర్ గ్రహించి కోసం ఆనాడు తెలంగాణ కోసం ఉద్యమ చేశారు నేడు రాష్ట్రంలో హక్కుల కోసం మరొక ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. రైతుల కష్టసుఖాలు కెసిఆర్ అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి రైతులను ఇబ్బంది కరలిగె పరిస్థితి తెచ్చే విధంగా మళ్లీ వెనక్కు వెళ్లే పరిస్థితి 60 ఏళ్ల కిందటకాలతో ఏ విధంగా ఉండే పల్లెలు రైతులకు నీళ్లు లేక విద్యుత్ లేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు ఆ పరిస్థితి వచ్చే విధంగా పార్టీ చేసే పనిని బట్టి అర్థం మరొక 20 ఏళ్లు ఈ ఐదేళ్ల పాలనలో ప్రజలందరూ వెనక్కి పోయే పరిస్థితి వస్తుంది. దీనికోసమే కృష్ణాజిల్లాలో ప్రాజెక్టులను ఒప్పందాలని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నల్లగొండ జిల్లా భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరిగింది. కెసిఆర్ భారీ బహిరంగ సభను విజయవంతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్, ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్ ఎంపీపీ ప్రతాప్ గౌడ్ రాజారెడ్డి, జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి రాజశేఖర్, వైస్ చైర్మన్ బాబర్ కౌన్సిలర్స్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు రమేష్ నాయుడు, చక్రధర్ రావు, విక్రమ్ సింహారెడ్డి తూం కృష్ణ రెడ్డి, గద్వాల టౌన్ %డ% అన్ని మండల పార్టీ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమ్మె రైతు కూలీల గ్రామీణ భారత్ బందు సిఐటియు ఆధ్వర్యంలో పోస్టర్ విడుదల



**రేవల్లి మేజర్‌న్యూస్:** రేవల్లి మండల కేంద్రంలో మంగళవారం ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మె రైతు కూలీల గ్రామీణ భారత్ బందును జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్టాంజనేయులు ఆధ్వర్యంలో పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు ,ఆశ వర్కర్లు, కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్, హమాలీలు, రైతులు, కూలీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్టాంజనేయులు పాల్గొని ప్రసంగిస్తూ కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు అయిందని, మోడీ అధికారంలోకి వస్తే 100 రోజుల్లో ధరలు తగ్గిస్తానని పెట్రోలు, డీజీలు, వంట గ్యాస్ ధరలు 243% పెంచారని, కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకం తగ్గించాలని, నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అందె లా ఉన్నాయి. భారతదేశ రాజ్యాంగం లౌకిక రాజ్యాంగం లౌకిక రాజ్యాంగాన్ని తుంగలోకి మనుధర్మ శాస్త్రాన్ని తేవాలని ప్రయత్నం చేస్తున్నారు. మత తత్వ విధానాలు మత ఉన్మాదపు చర్యలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ఇటీవల జనవరి 22న రామాలయ ప్రారంభం, ప్రాణ ప్రతిష్ట పేరుతో రాజకీయం చేశారు. మళ్లీ నేడు కృష్ణ జన్మ భూమి అని ఓట్లు దండుకునేందుకు కుట్రలు పలుతున్నారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి. మతం అనేది వ్యక్తిగతం ఎవరి దేవుని వాళ్ళు పూజించుకోవచ్చు. కానీ నా దేవుడు గొప్ప నా దేవుడు గొప్ప అని మతం పేరు మీద రాజకీయం చేయరాదు. సాధారణ కార్మికులు, ప్రజలు, రైతు, కూలీలు విడిపోతారు. దానివల్ల మన ప్రజలకు ఒరిగేదేమీ లేదు. పాలకులకు మాత్రమే పరిపాలన వస్తది. అధికారం వస్తది .కాబట్టి బీజేపీ విధానాలను అప్రమత్తంగా అర్థం చేసుకోవాలని తెలియజేస్తున్నాం. నరేంద్ర మోడీ ప్రజావ్యతిక కార్పొరేట్ అనుకూల మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా కార్మికుల సమ్మె రైతు కూలీల గ్రామీణ బంధు జరుగుతున్నది. వీటిని బిజెపి అనుబంధ సంఘం బిఎంఎస్ తప్ప అన్ని సంఘాలు మద్దతు ఇచ్చాయి. కాబట్టి సమ్మెను విజయవంతం చేయాలని కోరుతున్నాం . ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు సిఐటియు నాయకులు మద్దిలేటి, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు అరుణ, హైమావతి, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు శ్యామల, హమాలీల అధ్యక్షులు బాలయ్య, నాయకులు రామస్వామి, నరసింహ, కృష్ణయ్య, జింకల స్వామి ,మల్లేష్ ,సాదిక్ కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ యూనియన్ వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి అథ్లెటిక్స్ అఫీషియల్ రిఫరీగా గద్వాల జిల్లా వాసి సయ్యద్ హైదర్ పాష



**ఇటిక్యాల మేజర్‌న్యూస్:** జాతీయ స్థాయి అథ్లెటిక్స్ అఫీషియల్ రెఫరీగా సయ్యద్ హైదర్ బాషా ఎంపికయ్యారు జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి చౌరస్తాలో ఉన్న పదవ పటాలం లోని సాయుధ చైతన్య పాఠశాలలో పనిచేస్తున్న సయ్యద్ హైదర్ పాషా ఈనెల 14 నుంచి 19 వరకు గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ లో జరిగే 19వ నేషనల్ ఇంటర్ డిస్టిక్ అథ్లెటిక్స్ క్రీడలకు జాతీయ రిఫరీగా సయ్యద్ హైదర్ భాష ఎంపికయ్యారు.ఇటీవల నిర్వహించిన జాతీయస్థాయి అథ్లెటిక్స్ అఫీషియల్ (రెఫరీగా) పరీక్ష నిర్వహించగా జాతీయస్థాయిలో 59వ ర్యాంకు సాధించి ఎంపికయ్యారు. ఎఫ్ ఎస్ టి ఓ జాతీయస్థాయిలో ఉత్తీర్ణత సాధించి జిల్లాకు పేరు తేవడం గర్వకారణం అని గద్వాల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బీసన్న కార్యదర్శి సతీష్ ఎస్ జి ఎఫ్ కార్యదర్శి జితేందర్ డి వై ఎస్ ఓ డాక్టర్ బి.ఎస్ ఆనంద్ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు కృష్ణయ్య ప్రధాన కార్యదర్శి భరత్ కుమార్ వ్యాయామ ఉపాధ్యాయులు సాయుధ చైతన్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు షాషావలి.వి తిమ్మప్ప. వ్యాయామ ఉపాధ్యాయులు యుగంధర్. అభినందించారు.జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వెంకట రాములు సహాయ కార్యదర్శి నగేష్ బాబు ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆంజనేయులు అశోక్ సభ్యులు అభినందించారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేయాని కలెక్టర్‌కు వినతి



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గద్వాల మండలానికి ప్రత్యేక ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేయాలని బహుజన సేన జిల్లా అధ్యక్షుడు బిరెల్లి దానయ్య, పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు హరీష్ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ.. జిల్లాల విభజన జరిగి దాదాపు ఏడు సంవత్సరాలు గడుస్తున్నా గద్వాల మండలానికి జిల్లా కేంద్రానికి కలిపి ఒకటే జూనియర్ కళాశాల ఉండడం సిగ్గుచేటు అని అన్నారు. గద్వాల మండలంలో దాదాపు 28 గ్రామ పంచాయతీలు ఉన్నప్పటికీ.. నేటికీ ప్రత్యేక కళాశాల మండలానికి లేదన్నారు. ప్రతి సంవత్సరం వివిధ గ్రామాల నుండి పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులు దాదాపుగా వందల మంది విద్యార్థులు ఉన్నప్పటికీ జిల్లా కేంద్రానికి, మండల కేంద్రానికి కలిపి ఒక్కటే ప్రభుత్వం జూనియర్ కళాశాల ఉండడం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వారు వాపోయారు. గద్వాల మండల గ్రామంలోని విద్యార్థులు ప్రైవేట్ కాలేజీలకు ఫీజులు కట్టలేక జిల్లా కేంద్రంలో తాపీ మేస్త్రి, పెయింటింగ్, ప్లంబర్ వివిధ రంగాలలో కూలీలుగా పనిచేస్తున్నారన్నారు. కళాశాల తమ గ్రామాలకు దగ్గరలో ఉన్నట్లయితే మంచిగా చదువుకునేవారని, కానీ అలాంటి పరిస్థితి లేదన్నారు. కాబట్టి విద్యార్థుల భవిష్యత్తు గురించి ఆలోచన చేసి కాలేజీలను మంజూరు చేయాలని, వచ్చే వార్షిక విద్యాసంస్థల నుంచి గద్వాల మండలానికి ప్రత్యేక ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేయాలని వారు కలెక్టర్ కోరారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హరి, గోపాల్, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం
14 ఫిబ్రవరి 2024

## సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా కబడ్డీ పోటీలు ప్రారంభం



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్:** పట్టణంలోని 6వ వార్డు మెట్టుపల్లి తండాలో నంది మల్ల చంద్రమౌళి సారధ్యంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ చేతుల మీదుగా సేవాలాల్ మహారాజ్ పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కబడ్డీ పోటీలు ప్రారంభించారు. మెట్టుపల్లి తండా బీటీం జట్టు, మర్రికుంట తండా జట్టు పోటీపడ్డాయి. ఈ పోటీలో మర్రికుంట జట్టు 66 పాయింట్లతో విజయం సాధించగా, మెట్టుపల్లి జట్టు 36 పాయింట్లు సాధించింది. ఈ పోటీలలో 12 తండాల నుంచి జట్లు పోటీకి సిద్ధంగా ఉన్నాయి. నాగవరం యాదగిరి, బొంబాయి మన్నెంకొండ, జయనంద్ చబొలెమోని నరసింహ, కబడ్డీ పోటీల ఆర్గనైజేషన్ కే సాయి పి సుమన్, పి తేజ, తండాలో యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## పోషకాహారంపై పాఠశాల విద్యార్థులకు అవగాహన



**వనపర్తి ప్రతి నిధి, మేజర్ న్యూస్:** వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కని మెట్ట గ్రామ పరిధిలో శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వ విద్యాలయ విద్యార్థులు ప్రాథమిక పాఠశాలలో పోషకాహార లోపం పై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి బేబీ రాణి మాట్లాడుతూ ఎదిగే పిల్లలలో దాగి ఉండే ఆకలిని అదిగమించాలని సూచించారు. పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు ప్రోటీన్లు విటమిన్లు ఉన్న ఆహారం తీసుకోవాలని, రోగనిరోధక శక్తికి వివిధ రకాల పండ్లు, కూరగాయలు ఆహారంలో చేర్చుకోవాలన్నారు. పండ్లు, కూరగాయలు గుడ్లు,మాంసాహారం ప్రాముఖ్యతను వారు వివరించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కళాశాల తరుపున చిన్నారులకు పండ్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో కళాశాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య, పాఠశాల సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## చట్టాలపై ప్రతి విద్యార్థికి అవగాహన కలిగి ఉండాలి



**ఇటిక్యాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలంలోని తిమపురం గ్రామంలో మంగళవారంమహిళ అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో కలెక్టర్ ఆదేశాల మేరకే బాలల పరిరక్షణ విభాగం వీసీపీసీ మీటింగ్ అండ్ స్కూల్ అవేర్నెస్ ప్రోగ్రాం యరుపాటు చేయడం జరిగిది ఇచ్డ్స్ సూపెర్వై జర్ సంధ్య డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ వై శివ మాట్లాడుతూ బాలలకు ఎదురయ్యే సమస్యలు, బడి బయట పిల్లలు, బాల్య వివాహాలు, బాల కార్మికులు, బాలల చట్టాలపై అవగాహన కల్పించి, బలలపై ఎలాంటి వేదింపులు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత గ్రామ కమిటీ సభ్యులకు ఉంటుందని చెప్పడం జరిగింది. ఆపదలో ఉన్న బాల బాలికలు బాలల నేస్తం అయినటువంటి టోల్ ఫ్రీ నెంబర్ 1098కి కాల్ చేయాలని సూచించడం జరిగింది. గ్రామంలో ఎవరైనా అనాధ పిల్లలు ఉంటే కూడా మా దృష్టికి తీసుకొని రండి అని చెప్పడం జరిగింది. 0 నుంచి 18 సంవత్సరాలలోపు బాలబాలికల అందరికీ ఎలాంటి సమస్య వచ్చినా 1098, 100, టోల్ ఫ్రీ నెంబర్ కాల్ చేయండి అని చెప్పడం జరిగిం ది. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్, లక్ష్మి, విలేజ్ సెక్రటరీ, చంద్రకళ అంగన్వాడి టీచర్ నస్రిన్ సుల్తానా. పద్మావతి ఏఎన్ఎం కృష్ణవేణి స్కూల్ ఇంచార్జ్ ఖాను టీచర్ రవికుమార్ శ్రీరామ్ స్టూడెంట్స్ పాల్గొనడం జరిగింది.

## ముదిరాజ్ హక్కుల కోసం సీఎంఓ కార్యాలయంకు పోస్ట్ కార్డు లెటర్



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** ముదిరాజుల హక్కుల సాధనకోసం ముదిరాజ్ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు శివ ముదిరాజ్ పిలువుమేరకు నర్సింహాపిట్ల ముదిరాజ్ రాష్ట్ర కోఆర్డినేటర్, భానుప్రకాష్ వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆద్వర్యంలో మంగళవారం పోస్ట్ కార్డులు సీఎంఓ కార్యాలయంకు పంపారు. రాష్ట్ర వ్యాప్తంగా ముదిరాజ్ గడప గడప నుండి ఉద్యమ స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని కొనసాగిద్దాం తమ హక్కులను సాధిద్దామని పిలుపునిచ్చారు.

## విద్యార్థులు తాము ఎంచుకున్న లక్ష్యాన్ని చేరాలి : జిల్లా ఎస్పీ రితిరాజ్





**గద్వాల మేజర్ న్యూస్:** విద్యార్థులు తాము ఎంచుకున్న లక్ష్యం కోసం చేసే ప్రయత్నా%శీ% లో ఎన్ని అవాంతరాలు ఎదురైనా వాటిని అధిగమిస్తే నే లక్ష్యాన్ని చేరుతారని జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలిపారు. గట్టు మండలం బోయల గూడెం ప్రభుత్వ పాఠశాలలో 335 మంది విద్యార్థులకు వివేక్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ (బిమన్న) గద్వాల్ వారి ఆధ్వర్యంలో అట్లాస్, స్టడీ ప్యాడ్స్, జామెట్రీ బాక్స్, ఇంగ్లీష్ డిక్షనరీస్, జనరల్ నాలెడ్జి బుక్స్, వాటర్ బాటిల్స్ పంపని కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్యఅతిథిగా హాజరైన విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు తాము ఎంచుకున్న మార్గంలో పోయేక్రమంలో ఎన్నో అవరోధాలు వస్తాయని వాటిని అదికమిస్తే నే లక్ష్యాలను చేరుకుంటారని జిల్లా ఎస్పీ విద్యార్థులకు సూచించారు. విద్యార్థి దశలో క్రమశిక్షణ అలవర్చుకోవాలని, ఆత్మవిశ్వాసం పెంపొందించు కోవాలని, లక్ష్య సాధనకు మెంటల్‌గా దృఢంగా ఉండాలని సూచించారు. బాగా చదువుకుంటానని బాల్య వివాహాలు, కూలి పనులకు వద్దు అని తమ చదువుల పై తల్లిదండ్రులకు నమ్మకం కల్గించే బాధ్యతా విద్యార్థులదే నని అన్నారు. విద్యార్థులు చదువు తో పాటు తమ చుట్టు ఉన్న సమస్యలను గుర్తించాలని అన్నారు. గురువుల కళలను ఫుల్‌ఫీల్ చేయలని సూచించారు. మహిళలు విద్యను మధ్యలోనే వదిలేయవద్దు అని, ఆర్థికంగా స్వతంత్రంగా ఎదిగే వరకు కొనసాగించాలని కోరారు. వివేక్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ గురించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సుమారు 40 వేళ రూపాయాల విలువగల మెటీరియల్ అందించడం ఎంతో అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు తమకు ఉన్న సందేహాలను ఎస్పీ ని అడిగి తెలుసుకున్నారు. ఆ గ్రామం లో చాల మంది విద్యార్థులు డ్రాప్ ఔట్ కు గల కారణాలను ఎస్పీ కి వివారించారు. విద్యార్థుల డ్రాప్ ఔట్, బాల్యవివాహాల పై పోలీస్ శాఖ దృష్టి సాదిస్తుందని ఎస్పీ వివరించారు. ఈ కార్యక్రమంలో గట్టు ఎస్పై రామ కృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీదర్ రెడ్డి, ఎన్‌టిఎస్‌ఎఫ్ లక్ష్మీ నారాయణ, సాగర్, పాఠశాల స్టాప్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి - సిఐటియు జిల్లా అధ్యక్షులు బీ.ఆంజనేయులు



**ఊర్కొండ, మేజర్ న్యూస్:** కేంద్రంలో బిజెపి కార్పొరేట్ మతతత్వ విధానాలను ప్రతిఘటిస్తూ మోడీ ప్రభుత్వ వైఫల్యాలపై ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మె గ్రామీణ భారత్ బందులో కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు ప్రజలందరూ పాల్గొనాలని కోరుతూ అదేవిధంగా సమ్మె పోస్టర్ ను మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగినది. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తయిన రైతాంగ కార్మిక వర్గ ప్రజల సమస్యలను పరిష్కరించలేదని భారత్ వెలిగిపోతుంది అచ్చేదిన్ ఆయేగా, విశ్వగురు, ఆత్మ నిర్బర్ భారత్ , మేక్ ఇన్ ఇండియా వంటి మోసపూరిత నినాదాలు ఇచ్చిన ఏమి వరుగలేదని సిఐటియు జిల్లా అధ్యక్షులు బి .ఆంజనేయులు అన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు నేడు ఉద్యోగ కల్పన పడిపోయిందని నిరుద్యోగం గత 50 సంవత్సరాల గరిష్ట సాయికి చేరిందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు సహజ వనరులను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల పరం చేస్తుందని వ్యూహాత్మక అమ్మకాల పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలో 100% వాటాలు తెగ నమ్ముతుందని అన్నారు. ఉపాధి హామీ, పథకం అంగన్వాడి ,ఆశ, మధ్యాహ్నం భోజనం పథకం తదిత కేంద్ర పథకాలకు బడ్జెట్ పెంచాలన్నారు. అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లు గ తెచ్చిందని కనీస వేత నాలు నిర్ణయించే విధానానికి స్వస్తి పలికింది సమ్మె హక్కును కాలరాస్తున్నది. పిఎఫ్ ఈఎస్ఐ వెల్ఫేర్ బోర్డులను నిర్వీర్యంచేస్తుంది. తిరిగి 12 గంటల పని విధానం అమల్లోకి తేవాలని చూస్తుందన్నారు. కాంట్రాక్టు లేబర్ విధానం అన్ని రంగాల్లో మరింత పెంచి శ్రమ దోపిడీకి గురి చేస్తుందని కనీస వేతనం అన్ని రంగాల కార్మికులకు 26,000 నిర్ణయించి అమలు చేయాలని అన్నారు. అందుకనే ఫిబ్రవరి 16న జరిగే దేశభక్తి సార్వత్రిక సమ్మెలో అన్ని వర్గాల ప్రజలందరూ పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మిక సంఘం మండల నాయకులు చంద్రయ్య ,నాయకులు, జంగయ్య, పద్మమ్మ, శంకరమ్మ ,నారాయణ, చంద్రయ్య, ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు ప్రభావతి, మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ నాయకురాలు కృష్ణమ్మ, మల్లేశ్వరి, ఉపాధి హామీ పథకం కూలీలు జంగమ్మ రాములమ్మ పాల్గొన్నారు.

## కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్పోరేటు మతతత్వ విధానాలను ప్రతిఘటిద్దాం

### - సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము



**పానగల్, మేజర్ న్యూస్ :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ మద్దతు విధానాలను ప్రతిఘటిద్దామనిసిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము పిలుపునిచ్చారు. మండల పరిధిలోని బుసిరెడ్డిపల్లి గ్రామంలో భవన కార్మికులతో కలిసి ఫిబ్రవరి 16 నిర్వహిస్తున్న సమ్మెకు సంబంధించిన కరపత్రాలను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా సూర్యవంశం రాము మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై చార్జీషిట్ ప్రకటిస్తూ 2024 ఫిబ్రవరి 16న సమ్మె-గ్రామీణ భారత్ బంద్ విజయవంతం చేయాలని కోరారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు అవుతున్నప్పటికి కార్మికుల రైతుల సామాన్య ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చింది, 12 గంటల పని విధానం అమలు చేస్తుంది. రద్దు చేసిన చట్టాలలో భవన నిర్మాణ కార్మికుల 1996 చట్టం. వలస కార్మికుల 1979 చట్టం రద్దయింది దీంతో దేశవ్యాప్తంగా 10 కోట్లు, రాష్ట్రంలో 25 లక్షల నిర్మాణరంగ కార్మికులకు పోరాడి సాధించుకున్న హక్కులు హరించకపోయాయన్నారు. కార్మిక వ్యతిరేక నియంతృత్వ కార్పొరేట్ మతతత్వ అనుకూల విధానాలను దూకుడుగా అమలు చేస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఐక్యమై బిజెపి కో హటావో దేశ్ కు బచావో నినాదంతో ఫిబ్రవరి 16న జరిగే సమ్మె గ్రామీణ భారత్ బందులో భవన నిర్మాణ కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిల్లర్ మేస్త్రి యూనియన్ నాయకులు. కురుమయ్య, రాజు, దేవ, ఉషన్, మదిలేటి, కుర్మయ్య, నరసింహ పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీలకు కోయిలకొండ గురుకుల విద్యార్థి ఎంపిక



**కోయిలకొండ మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న కే శివకుమార్ జాతీయస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనందున పాఠశాల ప్రిన్సిపల్ అభినందించారు. విద్యార్థి శివకుమార్ నిరుపేద విద్యార్థి వ్యవసాయదారిత కుటుంబం కావడంతో తన ప్రతిభ ఆధారంగా గురుకులంలో సీటు సంపాదించి విద్యలో రాణిస్తూ అదేవిధంగా పాఠశాలలోని వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ గారి సహకారంతో అథ్లెటిక్స్ లో తన ప్రతిభ కనబరుస్తూ జిల్లా స్థాయి రాష్ట్రస్థాయిలో ఎన్నో పథకాలు సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఈనెల 15 నుండి 17వ తేదీ వరకు గుజరాత్లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టేడియంలో నిర్వహించే జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనడం జరుగుతుంది.. ఈ సందర్భంగా విద్యార్థి యొక్క ఎదుగుదలను తోటి విద్యార్థులకు తెలియజేస్తూ ప్రతి విద్యార్థి చదువుతోపాటు ఆటల్లోనూ క్రీడా స్ఫూర్తిని వెలిగెత్తి చాటుతూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆశిస్తూ అదేవిధంగా సహాయ సహకారాలు అందిస్తున్న పీఈటి శ్రీనయ్య గారిని ప్రిన్సిపాల్ సుభాష్ చంద్రబోస్ ఉపాధ్యాయ బృందం అభినందించడం జరిగింది.

## శ్రీశ్రీశ్రీ గుంత మిట్టరమలింగేశ్వర స్వామి ఆలయంలో 2వ రోజు పూజ కార్యక్రమంలు




**ఐజ మేజర్ న్యూస్ :** శ్రీశ్రీశ్రీ గుంత మిట్టరమలింగేశ్వర స్వామి ఆలయంలో 2వ రోజు పూజ కార్యక్రమంలో భాగంగా ఉదయం ప్రాతః కాల పూజ తో ప్రారంభ %శీ%ఐనాయి ప్రధాన అర్చకులు స్వామి వారికి విశేషంగా పూజలు నిర్వహించారు. అనంతరం యంత్ర విగ్రహాలకు అభిషేకలు తదితర పూజలు చేశారు. భక్తుల ఆధ్వర్యంలో పూజారులు చండీ హెూమం, రుద్ర హెూమం, ఘనంగా నిర్వహించారు. పూర్ణాహుతి, మంగళహారతుల తో పూజ కార్యక్రమలు నిర్వహించారు. అందరికితీర్ధప్రసాదాలు అందజేశారు. సాయంత్రం ప్రదోషకాల పూజ కార్యక్రమంలో భాగంగా, హెూమం, ధాన్యది వాసం, శయ్యదివాసం, పుష్పదివాసం, తోవిశేష పూజలు చేశారు. భక్తులకు మంగళ హారతులు ఇచ్చారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. గత రెండు రోజులగా పూజలు నిర్వహించారు. అలాగే అన్నదానం కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమలు గుంత మిట్ట రామలింగేశ్వర స్వామి ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## కళ్యాణం కమనీయం



**ఐజ మేజర్ న్యూస్ :** ఉత్తనూర్ గ్రామములో వెలసిన శ్రీశ్రీశ్రీ ధన్వంతరి వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి 12 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత ధన్వంతరి వేంకటేశ్వర స్వామి వారి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. దేవస్థాన కమిటీ అధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో పులకుర్తి మనీష్ రెడ్డి దంపతుల చేత వేదపండితుల మంత్రోత్సవాల నడుమ స్వామివారి కల్యాణ మహెూత్సవం ఘనంగాజరిగింది ధన్వంతరి వేంకటనాథుడి కల్యాణం తిలకించిన భక్తులు. పులకించి పోయారు అంతకు ముందుగా చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలు అంగరంగ వైభోగంగా భక్తులను మంత్ముగ్ధుల్ని చేశారు కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పండితులు మహిలాలు చుట్టుపక్కల ప్రాంతాల భక్తులు బారియోత్తున పాల్గొన్నారు.

## స్కూల్‌కు వాటర్ కేన్స్ అందజేత



**వడ్డేపల్లి మేజర్ న్యూస్:** రాజోలి మండల కేంద్రములోని ప్రాథమిక పాటశాల చిన్నబడికు మంగళవారం తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ ఐఎన్‌టియుసి జోగుళాంబ గద్వాల్ జిల్లా ప్రెసిడెంట్ జయప్రకాశ్ వాటర్ కేన్స్, గ్లాసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అయన మాట్లాడుతూ ఇదే స్కూల్‌లో నేను 1969 నుండి 1973 వరకు ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు చదివినానని, అప్పుడు మాకు విద్య నేర్పింది సుశీలమ్మ, నారాయణ, రాములు టీచర్లేనని ఆయన గుర్తుచేశారు, విద్యార్థులు కూడా బాగా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపోద్యాయులు సురేష్, ఉపాధ్యాయులు గజేందర్ రెడ్డి, మక్బూల్, మహిళా టీచర్స్ పాల్గొన్నారు.

## మల్లురవిని పరామర్శించిన జడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య



**గద్వాల మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మరియు ఢిల్లీ అధికార ప్రతినిధి నాగర్ కర్నూల్ మాజీ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి సోదరుడు మల్లు వెంకటేశ్వర్లు ఈరోజు ఉదయం గచ్చిబౌలి ఏఐజి హాస్పిటల్ స్వర్గస్తులైనారు. విషయం తెలుసుకున్న జడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య, మరియు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, బండ్ల రాజశేఖర్ రెడ్డి, గట్టు కృష్ణమూర్తి హైదరాబాదులోని గచ్చిబౌలిలో ఏఐజి హాస్పిటల్ కి వెళ్లి మల్లు రవి ని పరామర్శించారు.

## క్రీడలతో యువతకు ఆరోగ్యం, శారీరక దృఢత్వంతో పాటు మానసికోల్లాసం

### - జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా ప్రారంభమైనా జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్ - జిల్లా ఎస్పీ రితిరాజ్




**గద్వాల మేజర్‌న్యూస్:** క్రీడలలోను, నిజ జీవితంలోను యువత గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని, క్రీడలతో ఆరోగ్యం, శరీర దృఢత్వంతో పాటు మానసికోల్లాసం కలుగుతుందని జిల్లా ఎస్పీ రితిరాజ్, ఐపీఎస్ యువతకు తెలియజేశారు. జోగుళాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో పోలీస్ శాఖ అధ్వర్యంలో కమ్యూనిటి పోలీసింగ్ లో బాగంగా ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్ (వాలీబాల్ 12 టీమ్స్, క్రికెట్ 5 టీమ్స్)ను జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై జిల్లా అదనపు ఎస్పీ ఎన్.రవి తో కలిసి ప్రారంభించారు. అందులో భాగంగా జిల్లా ఎస్పీ జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడ జ్యోతిని వెలిగించగా క్రీడాకారులు ఫ్లాగ్ మార్చ్‌ను నిర్వహించారు. జాతీయ గేయం అనంతరం జిల్లా ఎస్పీ వాలీబాల్, క్రికెట్ లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్, ప్రజల మధ్య స్నేహపూర్వంగా సంబంధాలను మెరుగుపరిచేందుకు, కమ్యూనిటీ కి రీచ్ అయ్యేందుకు కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అందులో భాగంగా జిల్లాలో యువతను క్రీడల వైపు ప్రోత్సహించేందుకు, క్రికెట్, వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరుగుతు%శీ%దని అన్నారు. వాలీబాల్ కు సంబందించి ప్రతి మండలము నుండి ఒక్కొక్క టీమ్, పోలీస్ నుండి 10వ బెటాలియన్ తో సహా 5 టీమ్స్ మరియు క్రికెట్ కు సంభందించి పోలీస్ నుండి రెండు టీమ్స్, పబ్లిక్ నుండి రెండు టీమ్స్, రెవెన్యూ శాఖ ఒక టీమ్ తలపడుతయని అన్నారు. యువత క్రీడలలో పాల్గొనడం వల్ల శారీరకంగా,ఆరోగ్యం గా దృడంగా ఉండడంతో పాటు మానసికోల్లాసంగా, ఉత్సాహంగా ఉంటారని అన్నారు.నిజ జీవితంలో సమిష్టి కృషి తోనే విజయాలను సులువుగా చేరుకోగలమనే దానికి ఉదాహరణ క్రీడలని అన్నారు. క్రీడలు ఎవరి జీవితంలో వారికి తీపి గుర్తుగా మిగిలిపోతాయని అన్నారు. క్రీడా కారులు ప్రతి ఒక్కరు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని, అదే స్ఫూర్తి ని నిజ జీవితంలో అలవర్చుకోవాలని ఎస్పీ అన్నారు. ఓటమి చెందిన వారు తమ లోపాలను సవరించుకొని ముందుకు వెళ్లడం అలవర్చుకోవాలని అన్నారు. మొదటగా మల్దకల్, ఆలంపూర్ జట్ల మధ్య వాలీబాల్ పోటీలను ఎస్పీ టాస్ వేసి ప్రారంభించారు. క్రీడల ముగింపు రోజు పాఠశాల విద్యార్థులతో అవగాహనా కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్పీ వేంకటేశ్వర్లు, సాయుధ దళ డి.ఎస్పీ నరేందర్ రావు, కార్యాలయ ఏ. ఓ సతీష్ కుమార్, జిల్లా లోని సి.ఐ లు, అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సైలు, ఆయా మండలాల నుండి వచ్చిన క్రీడాకారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తాడు లాగు పోటీలను ప్రారంభించిన యస్.ఐ,వై. భాగ్య లక్ష్మిరెడ్డి




**మక్తల్ మేజర్ న్యూస్:** భారత ప్రథమ మహిళా గవర్నర్, భారత కోకిల సరోజినీ నాయుడు జన్మదినమైన ఫిబ్రవరి 13 న ,జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని, నారాయణపేట జిల్లా తగ్గాఫ్ వార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళలకు, బాలికలకు తాడు లాగు పోటీలను ఈ నెల 13న మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్ లో మక్తల్ యస్.ఐ వై.బి. లక్ష్మిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారిణులను పరిచయం చేసుకొని తాడు లాగు పోటీలను ప్రారంభించి, ఆయన మాట్లాడుతూ... ఉద్యోగంలో రిటైర్మెంట్ తీసుకొని క్రీడాకారులను తయారు చేస్తూ రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడలకు పంపుతున్న విశ్రాంత పీఈటి బి. గోపాలం ను అభినందిస్తూ, మీకు ఇలాంటి పీఈటి దొరకడము మీ అదృష్టమని, మహిళలు, బాలికలు ఆపద సమయంలో 100, 1930, 148కి కాల్ చేసి చెప్పాలని, మా పోలీస్ డిపార్ట్మెంట్ మహిళలకు, బాలికలకు అందుబాటులో ఉంటామని, అందరూ తగిన సమయంలో వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. యస్.సి గర్ల్స్ హాస్టల్ బాలికలు తగ్గ ఆఫ్ వార్ జాతీయ స్థాయి పోటీలలో పాల్గొన్న 10 మంది బాలికలను ఎస్ఐ లక్ష్మిరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.బి.గోపాలం మాట్లాడుతూ జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలను, బాలికలను ప్రోత్సహించాలని ఈ తాడు లాగు పోటీలు నిర్వహిస్తున్నామని, ఈ పోటీలలో 10 బాలికల జట్లు పాల్గొంటున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు తాన్ సింగ్, ప్రధాన కార్యదర్శి బి.గోపాలం, గూర కొండ శ్రీనివాసులు, నిర్వహణ కార్యదర్శులు అమ్రేష్ ,రమేష్ కుమార్ ,జాంగిర్, సునీత , వెంకటేష్ ,వంద మంది బాలికలు పాల్గొన్నారు.

## ఆలయాలను దర్శించుకున్న నారా బ్రాహ్మణి

### - ఘనంగా సన్మానించిన టిడిపి నాయకులు ఆంజనేయులు



**అలంపూర్ మేజర్ న్యూస్:** అష్టదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠంగా విరాజిల్లుతున్న జోగులాంబ దేవి అమ్మవారి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను మంగళవారం రోజు టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు కోడలు నారా బ్రాహ్మణి ఆలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు వీరికి ఆలయ ఈవో పురేందర్ కుమార్ ,ఆలయ చైర్మన్ చిన్నకృష్ణ ప్రధాన అర్చకుడు డిండిగల్ ఆనంద్ శర్మ వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అంతకు ముందు బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో అభిషేకం అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన పూజలు నిర్వహించారు. శ్రీ జోగులాంబ దేవి అమ్మవారి ఆలయంలో అమ్మవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు జరుగుతుండడంతో ఇలాంటి పూజ కార్యక్రమంలో ప్రత్యేక రోజుల్లో పాల్గొనడం వారు చేసుకున్న పుణ్యఫలం అని ఆలయ అర్చకులు ఈ సందర్భంగా వారికి వివరించారు. అనంతరం నవబ్రహ్మ ఆలయాలు ఉన్న ఈ పుణ్యక్షేత్రంలో వాటి విశిష్టతల గురించి ఆలయ అర్చకులు టిడిపి జాతీయ నాయకుడు లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణునికి ఆలయ అర్చకులు ఈ ప్రాంతంలోనే ఉన్న పుణ్యక్షేత్రాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అల్లంపూర్ టిడిపి తాలూకా ఇన్చార్జి ఆంజనేయులు నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి బాబు టిడిపి టౌన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## జెడ్ .పి.హెచ్.ఎస్ పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**రేవల్లి మేజర్ న్యూస్ :** రేవల్లి మండల కేంద్రంలో ఉన్న జెడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల లో విద్యార్థులు ఉపాధ్యాయ మరియు వివిధ రాజకీయ.. జిల్లాస్థాయి అధికారులుగా విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ముఖ్యమంత్రి గా మానస, విద్యాశాఖ మంత్రి గా సత్యనారాయణ, ఎమ్మెల్యే గా శిరీష, కలెక్టర్ గా లాస్య, డిఈఓ గా నాగలక్ష్మి, ఎంఈఓ మల్లేశ్వరి, ప్రధానోపాధ్యాయుడు గా గిరిబాబు, సర్పంచ్ గా శివ కమార్ ఒకరోజు పరిపాలనా అధికారులుగా విధులు నిర్వహించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి పాఠశాల హెచ్ఎం ప్రసాద్ మాట్లాడుతూ. తమ తోటి విద్యార్థుల కు సహచర విద్యార్థులూ ఉపాధ్యాయులుగా మరి పాఠాలు చెప్పడం వారి యొక్క విద్యాభివృద్ధి కి ఉపయోగపడుతుంది అని , విద్యార్థులు కష్టపడి కాకుండా, ఇష్టపడి చదివి ఉన్నంత స్థాయి ఉద్యోగాలు పొంది పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయ బృందంతో కలిసి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు బృందం, తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ డిటిఎఫ్ బృందం దాడి చేసి నల్లబెల్లం పట్టివేత 510 బస్తాల స్వాధీనం



**ధరూర్ మేజర్ న్యూస్:** ధరూర్ మండల పరిధి లోని కొత్తపాలెం సమీపంలో ఎక్సైజ్ అండ్ డిటిఎఫ్ బృందం దాడి చేసి తమిళనాడు రాష్ట్రం సేలం నుంచి జోగులాంబ గద్వాల జిల్లాలోని పలు ప్రాంతాలలో అక్రమంగా నల్ల బెల్లం సరఫరా చేస్తున్న క్రమంలో గద్వాల ఎక్సైజ్, డిటిఎఫ్ బృందం దాడులు నిర్వహించారు.510 బస్తాలలో రూ.10 లక్షలు విలువ చేసే 153 క్వింటాళ్ల నల్ల బెల్లం స్వాధీనం చేసుకుని, లారీని సీజ్ చేసి కేసు నమోదు చేశారు. గద్వాల్ ఎక్సైజ్ సీఐ గోపాల్ కథనం మేరకు ధరూర్‌లోని పలు గ్రామాలలో లారీలో నల్లబెల్లం తెచ్చి విక్రయిస్తున్నట్లు గద్వాల్ ఎక్సైజ్ పోలీసులకు సమాచారం అందడంతో కొత్తపాలెం స్టేజ్ వద్ద ఆ లారీని తనిఖీ చేయగా అందులో నల్లబెల్లం గుర్తించారు. తమిళనాడుకు చెందిన మోహన్ రాజ, సురేష్ శెట్టి అనే ఇద్దరు వ్యక్తులు సేలం నుంచి లారీ లో నల్లబెల్లం తెచ్చి గద్వాల్ జిల్లాలో ధరూర్ మండలంలో విక్రయిస్తున్నట్లు విచారణలో తేలిందని గద్వాల్ ఎక్సైజ్ సీఐ గోపాల్‌తెలిపారు. 510 బస్తాలలో సుమారు రూ.10లక్షలు విలువ చేసే 153క్వింటాళ్ల నల్లబెల్లం స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎక్సైజ్ పోలీసులు పేర్కొన్నారు.

## రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు కానుకుర్తి విద్యార్థుల ఎంపిక



**దామరగిద్ద, మేజర్‌న్యూస్:** ఈనెల 12న జరిగిన నారాయణపేట జిల్లా స్థాయి అండర్ 16 సబ్ జూనియర్ బాల బాలికల కబడ్డీ ఎంపికలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి రాష్ట్రస్థాయికి నాగేశ్వరి, అనూష మోహన్ ఎంపికైనట్లు వ్యాయామఉపాధ్యాయుడు కోచ్ చెన్నారం వెంకటప్ప తెలిపారు ఎంపికైన విద్యార్థులు ఈనెల 16 నుండి 19 వరకు సూర్యాపేట జిల్లాలోని చింతలపాలెంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ బాల బాలికల పోటీలలో నారాయణపేట జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించినట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఈ విశ్వనాథ్, ఉపాధ్యాయుల ఎస్ విశ్వనాథ్, శివరాములు, సునీత, సంతోష్ కుమార్, కాశప్ప, బాలరాజు, గోదావరి, కవిత, గౌతమి అభినందనలు తెలియజేశారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పై కేసు నమోదు



**గండీడ్ మేజర్ న్యూస్:** ఎలాంటి అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా యదేచ్ఛగా కొనసాగుతుంది. రెవెన్యూ,పోలీస్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంతో ఇసుక మాఫియా తమదైన శైలిలో అక్రమ దందను కొనసాగిస్తున్నారు. మంగళవారం రంగారెడ్డిపల్లి వాగు నుంచి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను పోలీసులు చెన్నాయపల్లి సమీపంలో పట్టుకుని స్టేషన్ కు తరలించి ట్రాక్టర్ యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఏ ఎస్ఐ ఆజం అలీ తెలిపారు.

## ఉపాధి హామీ పథకంలోభాగంగా సిసిరోడ్డు పనులు ప్రారంభించిన కాంగ్రెస్ కార్యకర్త కె.నందు



**నారాయణపేట మేజర్ న్యూస్ :** జాతీయ ఉపాధి హామీపథకంలో భాగంగా శాసన్ పల్లి గ్రామంలో మంగళవారం ఉదయం గ్రామ కర్య కర్త నందు అధ్వర్యంలో సీసి రోడ్డు పనులు ప్రారంభించారు నందు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు నెలల్లోనే గ్రామానికి సిసి రోడ్డు మంజూరు కావడం ఎంతో గర్వకారణం అన్నారు పనుల ప్రారంభంలో వల్లంపల్లి నరసింహా అలాగే ఇతర కాంగ్రెస్ కార్యకర్తలు ముందుండి పనులుప్రారంభించారు. ఇట్టి సిసిరోడ్డును మంజూరు చేసినటువంటి గనారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి %ణజజ% మాజీ జిల్లా అధ్యక్షులు కుంభం శివ కుమార్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశరు.

## ట్రై సైకిళ్లను అందజేసిన జిల్లా ఫీల్డ్ ఆఫీసర్ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి



**కౌకుంట్ల మేజర్ న్యూ స్:** మహబూ బ్నగర్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వం ద్వారా వచ్చిన ట్రై సైకిళ్లను డిస్టిక్ ఫీల్డ్ ఆఫీసర్ నాగరాజు ఆధ్వర్యంలో కౌకుంట్ల మండలానికి చెందిన డి.రాములు, జమ్మన్న, మరియు పుట్టపల్లి గ్రామానికి చెందిన గొల్ల ఆశన్నకు ట్రై సైకిళ్లను అందజేసిన జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు. ఈ కార్యక్రమంలో అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** ముచ్చింతల గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి వారికి పాఠాలు బోధించారు. డీఈవోగా వినయ్, ఎంఈఓగా కీర్తన, హెడ్మాస్టర్‌గా వైష్ణవి, వారితోపాటు 30 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి ప్రకాష్, స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ సుమన్ మహారాజ్ మరియు ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఛలో నల్గొండ బయలుదేరిన బిఆర్ఎస్ నాయకులు



**నారాయణపేట మేజర్ న్యూస్:** నారాయణ పేట పట్టణం నుండి కేసీఆర్ మీటింగ్ స్థానిక మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి నేతృత్వంలో మంగళవారం నల్గొండ భారీ బహిరంగ సభకు తరలి వెళ్లారు. స్థానిక బి.ఆర్.ఎస్. నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మద్దూర్‌కు నూతన ఎస్సైగా రామ్ లాల్



**మద్దూరు మేజర్ న్యూస్ :** మద్దూర్ పోలీస్ స్టేషన్ నూతన స్హెచ్ఒగా ఎస్సైఎ రామ్ లాల్ మంగళవారము రోజు బాధ్యతలు తీసుకున్నారు. ఇతను ఇంతకుముందు మహబూబ్నగర్ జిల్లా విఆర్ నుండి బదిలీపై మద్దూరు రావడం జరిగింది. ఇంతకుముందు ఉన్న ఎస్సై సురేష్ గౌడ్ జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ కు బదిలగా వెళ్ళారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై మాట్లాడుతూ మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ శాంతి భద్రతలు పరిరక్షించడానికి కృషి చేస్తానని అలాగే చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్టరీత్యా కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## నూతన ఎస్సై అభిషేక్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించిన జర్నలిస్టులు



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబు పేట స్థానిక పోలీస్ స్టేషన్ కు నూతన ఎస్ఐ అభిషేక్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా జర్నలిస్టులు ఎస్సైకి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ తన ధ్యేయమని అన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు 24 గంటల పాటు పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నాను అని పేర్కొన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేయటంలో పాటు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. జర్నలిస్టులు ప్రజలు పోలీస్ శాఖకు సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల జర్నలిస్టులు కృష్ణయ్య ,కల్మకల్ల శేఖర్, రవి,అంకూరి స్వామి, వెంకటేష్, బైండ్ల గోపాల్,కూచూర్ శేఖర్ తదితరులు ఉన్నారు.

## కరాటే పోటీల్లో లిటిల్ ఏంజల్స్ విద్యార్థుల ప్రతిభ



**పాలమూరు మేజర్‌న్యూస్:** హైదరాబాదులో ఇటీవలే జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో జిల్లా కేంద్రంలోని లిటిల్ ఏంజల్స్ హై స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటి పతకాలు సాధించినట్లు కరస్పాండెంట్ హెచ్.ఉజ్వల తెలిపారు. ఈ పోటీల్లో ఎస్. చంద్రకళ మొదటి స్థానంలో బంగారు పతకం, ఎం. శిరీష, గౌరీ రెండో స్థానంలో రజత పతకం, రవీన, అమ్ములు, శాంతి, శిరీష మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకాలు సాధించినట్లు తెలిపారు. మంగళవారం పతకాలు సాధించిన విద్యార్థులను కరెస్పాండెంట్ ఉజ్వల అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాఘవేందర్, కరాటే మాస్టర్ ఎస్ కే.మోసీన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆంగ్ల పదజాల పోటీలలో విద్యార్థి ప్రతిభ



**తెలకపల్లి మేజర్ న్యూస్:** సరోజినీ దేవి జయంతి సందర్భంగా నాగర్ కర్నూల్ గవర్నమెంట్ హై స్కూల్లో ఏర్పాటు చేసిన ఆంగ్ల పదజాల పోటీలో నాగర్ కర్నూల్ జిల్లా తెల్కపల్లి మండలం గౌరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న ఎం అంజలి ప్రథమ స్థానంలో గెలుపొందారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థినికి ప్రశంసా పత్రాన్ని అందించి, బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థిని అంజలిని మరియు గైడ్ టీచర్ శివప్రసాద్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం మల్లికార్జున్ మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

## ఉద్యోగస్తులను నిండా ముంచిన హరీష్ రావు - ఆల్‌మేవా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫరూక్ హుసేన్

**పాలమూరు మేజర్ న్యూస్:** గత ప్రభుత్వం లో ఆర్థిక మంత్రిగా పనిచేసిన తన్నీర్ హరీష్ రావు ఉద్యోగ ఉపాధ్యాయుల ఆర్థిక ప్రయోజనాలు దెబ్బ తీసి నిండా ముంచారాని తెలంగాణ ఆల్ మే వా రాష్ట్ర అధ్యక్షుడు షేక్‌ఫరూక్ హుస్సేన్ మంగళవారం ఒక ప్రకటనలో విమర్శించారు. గత ప్రభుత్వం ఒక్క నెల కూడా జీతాలు సరిగ్గా ఇవ్వలేదని పేర్కొన్నారు. వేలాది ఉద్యోగుల సప్లిమెంటరీ బిల్లులు, జీ పీ ఎఫ్ సరెండర్ లీవ్, టీఎస్‌జీఎల్ఐ మెడికల్ రీ ఎంబెర్స్ మెంట్ బిల్లులు, రెండేళ్లుగా ఈ కుబెర్ లో పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. 10 శాతం కమిషన్ ఇచ్చిన వారికి బిల్లులు మంజూరు చేసి పెద్ద ఎత్తున అవినీతికి తెర లేపిన ఘనుడు హరీష్ రావు అని పేర్కొన్నారు. ఇప్పటికీ ఉద్యోగుల కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్ ఉన్నాయని పేర్కొన్నారు. పాప భారం మాత్రం రేవంత్ రెడ్డి పై వేస్తా అంటే ఎట్లా అని హరీష్ రావును ప్రశ్నించారు. ఉద్యోగులకు నష్టం చేసిన ఏ ప్రభుత్వం బాగుపడలేదని గుర్తుంచుకోవాలని ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**లింగాల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన లింగాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యాశాఖ మంత్రిగా అఖిల్ రాజు, కలెక్టర్‌గా మణి శరణ్, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్‌గా జస్వంత్ ,ఆర్జేడిగా కవిత, డీఈఓగా నవ్య, డిప్యూటీ డీఈవోగా హారిక, ఎంఈఓగా ఎండి కబీర్, ప్రధానోపాధ్యాయులుగా నరసింహస్వామి వ్యవహరించగా 56 మంది విద్యార్థులు చాత్రోపాధ్యాయులుగా పాల్గొన్నారు. తరగతి గదులు యందు ఛాత్రోపాధ్యాయులు బోధనోపకరణముల సహకారంతో పాఠ్యాంశాలను బోధించి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఎంసి చైర్మన్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ చిన్నతనం నుంచే నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అంబులెన్స్‌లో ప్రసవం తల్లి బిడ్డ క్షేమం

**పానగల్, మేజర్‌న్యూస్:** నిండు గర్భిణి పురిటి నొప్పులతో బాధపడుతూ అంబులెన్స్‌లో ఆసుపత్రికి వెళ్తండగా మార్గ మధ్యలోనే అంబులెన్స్‌లోనే గర్భిణీ ప్రసవించిన సంఘటన పానగల్ మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని శాఖాపూర్ గ్రామానికి చెందిన పద్మ అనే నిండు గర్భిణి ప్రసవపు నొప్పులతో బాధపడుతుం డడంతో కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్ వాహనానికి సమాచారం ఇచ్చారు. వాహనంలో పానగల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా నిండు గర్భిణీ పద్మ కు పురిటి నొప్పులు అధికం కావటంతో అంబులెన్స్ సిబ్బంది శశి, మహేష్‌లు పద్మకు అంబులెన్స్ వాహనంలోనే సాధారణ ప్రసవం చేశారు. ప్రసవంలో పద్మ మగ బిడ్డకు జన్మనిచ్చిందని తల్లి బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉన్నారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈఎంటి శశి పైలట్ మహేష్‌లకు పద్మకుటుంబసభ్యులుకృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామాలలో ముమ్మరంగా పారిశుధ్య కార్యక్రమాలు



**పానగల్, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంతో పాటు మండలంలోని తెల్లరాళ్ల పల్లి కేతేపల్లి తెల్లరాళ్లపల్లి తండా తదితర గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాలు ముమ్మరంగా సాగుతున్నాయి. గ్రామాలలో ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పరిశుద్ధ కార్యక్రమాలను దగ్గరుండి చేపడుతున్నారు. తెల్లరాళ్లపల్లి తండాలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చేపడుతున్న పారిశుధ్య కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ శాంతమ్మ గిరిజన సంఘం నాయకులు బాలయ్య నాయక్ స్థానిక గిరిజన యువకులు స్వచ్ఛందంగా పాల్గొని శ్రమ సమాధానం చేపట్టారు, కార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

## నూతన ఎస్సై ని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** ఈరోజు శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో ఉన్నటువంటి పోలీస్ స్టేషన్ నందు బదిలీపై వచ్చిన లిసబ్ ఇన్స్పెక్టర్ బి వెంకటేశ్వర్లు నీ శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి వారికి శాలువా తో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండలం కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు లిపలుస రాజా గౌడ్, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఈరపాగ కురుమన్న, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జె ఆశన్న మరియు మండల యూత్ కాంగ్రెస్ నాయకులు నీరడి ఆనంద్ ,చిన్న గోవిందు లి తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ అభ్యర్థులకు సన్మానం



**వీపనగండ్ల, మేజర్ న్యూస్ :** మండలంలోని గోపల్ దిన్నె గ్రామానికి చెందిన మిట్టక డుపుల శివకుమార్. మిట్టక డుపుల భాస్కర్ లు ఇద్దరు ఇటీవలే పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. మంగళవారం వారి తల్లిదండ్రులను స్థానిక పాఠశాల దగ్గర ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. పాఠశాల హెచ్ఎం శ్రీనివాసులు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్ రెడ్డి. మాజీ సర్పంచ్ విజయకుమార్ లక్ష్యం మేరకు చదవడం ద్వారానే అనుకున్నది సాధించాంగలుగుతారని అన్నారు. ఉద్యోగాలు పొందిన భాస్కర్. శివకుమార్ మాట్లాడుతూ మాకు ఉద్యోగాలు రావడానికి కారణం మమ్మల్ని ఎంతో కష్టపడి చదివించిన తల్లిదండ్రులు. పాఠశాల ఉపాధ్యాయుల విద్యాబోధనే అని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విక్రమ్. గ్రామస్థులు కురుమయ్య. పిఎసిఎస్ డైరెక్టర్ ఎల్లస్వామి. టీచర్ బాలగౌడ్. డీలర్ సింగయ్యశెట్టి. శాంతయ్య. వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు ఘనంగా చేయాలి

### - సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవ కమిటీ కోశాధికారి లిలావుడియా ప్రేమ్ కుమార్ నాయక్



**నవాబ్‌పేట మేజర్ న్యూస్ :** గత కొన్ని సంవత్సరాల నుంచి గిరిజన ప్రజలు తన ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలను మహారాజ్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ప్రతి సంవత్సరం నవాబుపేట మండల కేంద్రంలో సంత శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఆటపాటలతో నిర్వహిస్తున్నారు. కావున మండలంలో ఉన్న ప్రతి తాండ ప్రజలు నవాబుపేట మండలంలో సంత శ్రీ సేవాలాల్ మహారాజ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగే అధికారిక కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయగలరని చేతులెత్తి కోరుచున్నాము. మిమ్మల్ని ఈనెల 15 గురువారం నాడు మండల కేంద్రంలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో జరుగబోయే జయంతికి స్వాగతిస్తున్నాము

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలి - జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** పురాతన కాలం నుండి కొనసాగుతున్న పద్ధతి నివారణ కంటే నిరోధన ఉత్తమం అని , ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించినప్పుడే ప్రమాదాల సంఖ్య తగ్గుముఖం పడుతుందని జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి అన్నారు. జనవరి 15 నుండి ఫిబ్రవరి 14 వరకు నిర్వహించే రోడ్డు భద్రత కార్యక్రమాలలో భాగంగా మంగళవారం పెద్దమందడి మండలం మోజర్ల గ్రామంలోని ఉద్యాన కృషి కాలేజ్ లో వెస్టన్ ఆంధ్రా టోల్ ప్లాజా ప్రవేట్ లిమిటెడ్ శాఖాపూర్ వారు నిర్వహించిన రోడ్డు భద్రతపై జరుగు అవగాహన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మొదటగా ఎస్పీని కళాశాల ప్రిన్సిపాల్ బృందం పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. తరువాత వెస్టన్ ఆంధ్ర టోల్ ప్లాజా ప్రవేట్ లిమిటెడ్, ప్రాజెక్ట్ హెడ్ దీపా మాదయ, జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తికి స్వాగతం పలికి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులతో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రమాదం సంభవించినప్పుడు బాధపడే కన్నా ప్రమాదం జరగకముందు జాగ్రత్తలు తీసుకోవడం ఉత్తమమని సూచించారు. ఈ కార్యక్రమంలో వెస్టన్ ఆంధ్ర టోల్ ప్లాజా ప్రవేట్ లిమిటెడ్ శాఖాపూర్ ప్రాజెక్టు హెడ్ దీపా, కళాశాల డీన్ సైదయ్య , ఆపరేషన్స్ మేనేజర్ సంతోష్, మెయిన్టెనెన్స్ మేనేజర్ బాలమురుగన్, రూట్ మేనేజర్ రాకేష్ గౌడ్, టోల్ ప్లాజా సిబ్బంది, కళాశాల సిబ్బంది, పెద్దమందడి ఎస్సై శివకుమార్ , పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకోట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లాలోని కొత్తకోట పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొత్తకోట పిఎస్ లో పెండింగ్ కేసులు వాటి స్థితి గతులు, నమోదైన కేసుల్లో నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు వాటి పురోగతిపై సంబంధిత ఎస్సై మంజునాథ్ రెడ్డి ని అడిగి కేసుల ఫైల్స్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్ల వారీగా యుఐ కేసులు తగ్గించుకో వాలన్నారు. నిర్ణీత గడువులోపు పెండింగ్ కేసులను పరిష్కార దశకు తీసుకురావాలన్నారు. లోన్ యాప్‌ల మోసాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా చైతన్యం చేయాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలైన మట్కా, పేకాట, అక్రమ మద్యం రవాణాపై ముందస్తు సమాచారం సేకరించి వీటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి వంటి నిషేధిత మాదకద్రవ్యాలను రవాణా, విక్రయించే వారిపై ఎన్డీపీఎస్ కేసులు నమోదు చేయాలన్నారు. ప్రతి పోలీసు అధికారి బాధ్యతగా వ్యవహరించాలని, పూర్తిస్థాయిలో విచారణ దర్యాప్తు చేసి ఖచ్చితమైన ఆధారాలతో కోర్టుకు సమర్పించి బాధితులకు సరైన న్యాయం చేయాలన్నారు.

## రాజాపూర్ ఎంపీడీవో లక్ష్మీదేవి రిలీవ్

### - నూతన ఎంపీడీవోగా మచ్చేందర్

### - రాజాపూర్ మండల మొదటి ఎంపీడీవోగా ముద్ర వేసుకున్న లక్ష్మీదేవి





**రాజాపూర్, మేజర్ న్యూస్ :** రాజాపూర్ గ్రామం నూతన మండలంగా ఏర్పాటైన నాటి నుంచి నేటి వరకు ఎంపీడీవోగా కొనసాగిన లక్ష్మీదేవి రిలీవ్ అయ్యారు. నూతన మండలంగా రాజాపూర్ ఏర్పాటు కావడంతో 2019 సంవత్సరం సెప్టెంబరు నెలలో మండల ఎంపీడీవోగా లక్ష్మీదేవి బాధ్యతలు స్వీకరించారు. నాటి నుంచి నేటి వరకు ఎంపీపీ సుశీల రమేష్ నాయక్, జెడ్పిటిసి మోహన్ నాయక్, వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, రాజాపూర్ గ్రామ సర్పంచ్ బచ్చిరెడ్డితో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఆయా గ్రామపంచాయతీ కార్యదర్శులతో, తోటి అధికారులతో సన్నిహితంగా ఉంటూ మండల అభివృద్ధికి తన వంతు కృషి చేశారని చెప్పుకోవచ్చు. రాజాపూర్ నూతన మండలంగా ఏర్పాటైన నాటి నుంచి మండల తహసిల్దార్లుగా, ఎస్ఐలుగా ఇప్పటివరకు చాలామంది విధులు నిర్వహించారు. కాని ఎంపీడీవో లక్ష్మీదేవి మాత్రం గత నాలుగు సంవత్సరాలకు పైగా రాజాపూర్ మండలంతో ఎంతగానో అనుబంధం ఉందని చెప్పవచ్చు. ఎంపిడిఓ లక్ష్మీదేవి రిలీవ్ అవుతూ నాగర్‌కర్నూల్ జిల్లాకు వెళ్తున్నారని సమాచారం. ఎంపీడీవో లక్ష్మీదేవి స్థానంలో రాజాపూర్ మండల నూతన ఎంపీడీవోగా సిద్దిపేట జిల్లా నుంచి మచ్చేందర్ బాధ్యతలు స్వీకరిస్తున్నట్లు సమాచారం.

## అయిజ మండలంలో ఆర్మచూర మెగా మిర్చి సాగు దినోత్సవం ను జరిపిన జీవాగ్రో కంపెనీ



**అయిజ రూరల్ న్యూస్:** మంగళవారం రోజున అయిజ మండలంలోని భుంపురం లో జీవాగ్రో కంపెనీ వారి ఆధ్వర్యంలో ఆర్మచేరీరం మెగా మిర్చి సాగు దినోత్సవంను ఘనంగా నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కంపెనీ నుండి అమృత, మరియు జాజ హరికృష్ణ, జూటూరు నరేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్చి పంట కోద తర్వాత ముఖ్యంగా ఆరు వచ్చురా ఉపయోగించిన తర్వాత నాణ్యత పై ఎలాంటి సందేహాలు ఉన్న మమ్మల్ని సంప్రదించాలని అటువంటి నాణ్యత లోపం అయినటివి ఇక్కడ జరగదని చెప్పుకొచ్చారు. ఆర్మూర్ వాడిన మిరప పంటకు వాడను మిరప పంటకు తేడా ఇక్కడ చూడొచ్చని మిరప పంటకు సంబంధించిన నాణ్యతను రంగు బరువులో చూపించారు రైతులందరూ గమనించి ఆశ్చర్య కిచితులయ్యారు. ఈ కార్యక్రమంలో ఆర్మచేర ఉపయోగించిన హనుమంతు అనే రైతును కంపెనీవారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జికే పరశురాముడు ఆర్మచూర కంపెనీ ఐజ మండల ఇన్చార్జ్ మరియు రైతులు పాల్గొన్నారు.

## కేసీఆర్ బహిరంగ సభకు బయలుదేరిన ధరూర్ మండల బిఆర్ఎస్ నాయకులు



**ధరూర్ మేజర్ న్యూస్:** ధరూర్ మండల కేంద్రం నుండి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు నల్లగొండ సభకు తరలిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు బహిరంగ సభకు బస్సులను జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే మంగళవారం బిఆర్ఎస్ పార్టీ అధినేత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపుమేరకు కాంగ్రెస్ ప్రభుత్వం కృష్ణా జలాల నిర్వహణ బాధ్యత కృష్ణ రివర్ మేనేజ్మెంట్ బోర్డ్ కు అప్పగించడాన్ని నిరసిస్తూ నల్గొండ జిల్లాలో జరగబోయే బహిరంగ సభకు బయలుదేరి వెళ్లారు మండల అధ్యక్షుడు డి.ఆర్. విజయ్ కుమార్ మరియు వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో రాష్ట్ర లో పదేళ్లు కెసిఆర్ పాలనలో సుభిక్షంగా ప్రజలందరికీ అన్ని సంక్షేమ పథకాలు అందించడం జరిగిందిన్నారు. ఈ కార్యక్రమంలో ధరూర్ మండల అధ్యక్షుడు డి.ఆర్.విజయ్ కుమార్ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఫర్ధిపూర్ గ్రామంలోని అప్పర్ ప్రైమరీస్కూల్‌లో విద్యార్థులు మంగళవారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కలెక్టర్‌గా మేఘన అడిషనల్ కలెక్టర్‌గా అర్చన డీఈఓగా వెన్నెల ఎంఈఓగా అక్షయ సీఈవోగా మహాలక్ష్మి, హెచ్ఎంగా పూజ ఉపాధ్యాయులుగా మానస. వెన్నెల. శ్రావణి. అప్స. శైలజ. శివరాజ్. తేజస్విని. ఖలీల్ పాషాలు. వ్యవహరించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి అందరిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు కృషి,పట్టుదల క్రమశిక్షణ మరియు చిన్ననాటి నుండి లక్ష్యాలను ఏర్పరుచుకొని వాటి సాధన కొరకు నిరంతరం కృషి చేస్తూ భవిష్యత్తులో ఉత్తమ పదవులు అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు గ్రామానికి దేశానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని విద్యార్థులను ఆయన ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఖాజా మైనద్దీన్. షేక్ సుల్తాన్. రాఘవేందర్. శ్రీనివాస్. పి ఈ టి. రాజు తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మె-గ్రామీణ బంద్ ను జయప్రదం చేయండి

### సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి

**ఉండవెల్లి మానవపాడు మేజర్ న్యూస్:** ఈనెల 16వ తేదీ శుక్రవారం రోజు జరిగే దేశవ్యాప్త సమ్మె–మరియు గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏ వెంకటస్వామి కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు మాలిక్ భాష, అంగన్ వాడి యూనియన్ నాయకులు సుమిత్ర, కృష్ణవేణి, జయమ్మ, విమలమ్మ, శ్రీలత, ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు ఈశ్వర్, అచ్చన్న, మహబూబ్ బాషా, భవనిర్మాణ కార్మిక సంఘం నాయకులు రాజు, సివిల్ సప్లై హమాలీ సంఘం నాయకులు అల్లిపీర, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు కృష్ణ, తదితరులు, పాల్గొన్నారు.

# ప్రైవేటు ఆసుపత్రులలో సాధారణ కాన్పులు జరగాలి

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. జయచంద్ర మోహన్**



**వనవర్తి టౌన్, మేజర్ న్యూస్:** జిల్లాలోని ప్రైవేటు ఆసుపత్రులలో సాధారణ కాన్పులు జరగాలని, సిజేరియన్ కాన్పులు తగ్గించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయచంద్ర మోహన్ అన్నారు. జిల్లాలో కాన్పులు నిర్వహించే ప్రైవేట్ ఆసుపత్రుల డాక్టర్స్ , మేనేజ్మెంటు వారికీ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయచంద్ర మోహన్, అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యం లో సమీక్ష సమావేశం నిర్వహించారు. సాధారణ కాన్పుల మీద గర్భిణీ స్త్రీలకు ప్రైవేట్ ఆసుపత్రుల డాక్టర్స్ అవగాహన కల్పించాలని అన్నారు. యోగ ,మెడిటేషన్ చేయాలని, ఆసుపత్రులలో కాన్పు అయిన తరువాత సమాచారాన్ని ఆన్లైన్లో బర్త్ పోర్టల్ సైట్‌లో నమోదు చేయాలన్నారు. సిజేరియన్ కాన్పులకు సాధారణ కాన్పులకు వాళ్ళు తేడా గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మాస్ మీడియా అధికారి చంద్రయ్య, మధు హెచ్ఈ పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్ పరీక్ష ఫలితాలలో వాగ్దేవి ప్రభంజనం



**మహబూబ్ నగర్ విద్యావిభాగం మేజర్ న్యూస్ :** నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వారు జనవరి 24వ తేదీ నుండి ఫిబ్రవరి ఒకటో తేదీ వరకు నిర్వహించిన జేఈఈ మెయిన్ పరీక్ష ఫలితాలలో జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు . ఫలితాలలో అన్విత 99.13 పర్సంటైల్ కీర్తన 95.92 పర్సంటైల్ సాధించారు వీరితోపాటు ఐశ్వర్య, కస్తూరి, సాయి భరత్, రాధిక, అన్విత విద్యార్థులు అత్యుత్తమ పర్సంటైల్ సాధించి అడ్వాన్స్ కు ఎంపికైనారు. వీరిని మంగళవారం కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా విజేత వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ చదువుతూ ఇంటర్ తో పాటు జేఈఈ జాతీయస్థాయి పరీక్షల్లో కూడా రాణించడం చాలా సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తం చేశారు ఇదేవిధంగా కష్టపడుతూ ఏప్రిల్ నెలలో జరిగే రెండవ విడతలో కూడా అత్యుత్తమ పర్సంటైల్ సాధించి తల్లిదండ్రులకు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఐఐటి నీట్ అకాడమీ ఇన్చార్జ్ పావని రెడ్డి, ప్రిన్సిపాల్ గీతాదేవి, అధ్యాపకులు రాఘవేంద్రరావు, ఎంసెట్ ఇంచార్జ్ షాకీర్, యాకూబ్, గోవిందరాజులు, కేశవులు, రామ్ రెడ్డి, భరత్ పాల్గొన్నారు.

# వేరుశనగకు గిట్టుబాటు ధర ఇవ్వాలని రైతులు ఆందోళన



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులోరైతులు ఆందోళనకుదిగారు ఆరుగాలం కష్టపడి పండించిన వేరుశనగకు గిట్టుబాటు ధర చెల్లించాలని కోరుతూ మంగళవారం వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ముందు రైతులు ఆందోళన దిగారు వ్యాపారులు రైతులకు సరియైన ధర ఇవ్వడం లేదని విత్తనాలు కొన్నప్పుడు అధిక ధరకు కొన్నామని ఇప్పుడు పంట వచ్చిన తర్వాత గిట్టుబాటు ధరను అమలు చేయడం లేదని రైతులు ఆరోపించారు ఈ విషయం తెలుసుకున్న పోలీస్ సిఐ కనకయ్య మార్కెట్ యార్డ్ కు చేరుకుని రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు ఈ సందర్భంగా మార్కెట్ సెక్రటరీ మాట్లాడుతూ ఈరోజు టెండర్లు సరైన ధరలే వేశారని మీకు నచ్చనిచో మరుసటిదినం టెండర్ లో పెట్టుకోవాలని అన్నారు దీంతో రైతులు ఆందోళన విరమించారు.

# ఇసుక అక్రమ రవాణాను సమర్ధవంతంగా అరికట్టండి

**- జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్**



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టడంలో పోలీసు, రెవెన్యూ, మైనింగ్, పంచాయతీరాజ్ శాఖల అధికారులు సమర్ధవంతంగా చర్యలు చేపట్టాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లాసమీకృత కార్యాలయ సముదాయంలోని కలెక్టర్ సమావేశ భవనంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమీక్షసమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశములో జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు కావలసిన ఇసుక రీచ్లు అందుబాటులో ఉన్నాయని, కొత్త రీచ్ లను ప్రజల అవసరాల రిత్యా అందుబాటులోకి తీసుకురావాలని, ప్రజలకు ఇసుక కొరత లేకుండా చూడాలని ఆయా శాఖ అధికారుల ను ఆదేశించారు. జిల్లాలో అక్రమ ఇసుక రవాణా జరగకుండా అరికట్టవలసిన బాధ్యత పోలీస్ శాఖదే అని తెలిపారు. ఇసుకను అక్రమంగా తరలించుక పోయే ట్రాక్టర్లను, టిప్పర్లను సీజ్ చేయాలని, అట్టి వాహన యజమానులపై కేసు నమోదు చేయాలని ఆదేశించారు. అక్రమంగా ఇసుకను తరలించుకుపోయే వాహనాలను గుర్తించి పోలీసులకు, రెవెన్యూ అధికారులకు సమాచారం అందించాలని ప్రజలను కలెక్టర్ కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక పాలసీని సమర్ధవంతంగా అమలు చేయాలని, క్షేత్రస్థాయిలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. మైన్స్ శాఖ అధికారుల నుండి ఇప్పటివరకు జిల్లాలో గల రీచ్ ల నుంచి తీసిన ఇసుక, మిగతా బ్యాలెన్స్, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇసుక తరలించే వాహనాలను నిర్దిష్ట సమయాలలోనే అనుమతించాలని పోలీస్ శాఖనుకు స్పష్టం చేసినారు. ఇసుక తరలింపుకు సంబంధించిన రికార్డులను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఆదేశించారు. ఇసుక తరలించే వాహనాలలో రసీదులను క్షుణ్ణంగా పరిశీలించాలని ఓవర్ లోడ్ తో వెళ్లే టిప్పర్లను గుర్తించి చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేసించినారు. ఈ సమావేశంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ సీతారామారావు, మైన్స్ ఏ.డి సాంబశివరావు, డీఎస్పీలు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు అమ్మవారి నిజరూప దర్శనం



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** అష్టదశ శక్తిపీఠాలలో ఐదవ శక్తిపీఠంగా విరాజిల్లుతున్న శ్రీ జోగులాంబ దేవి అమ్మవారి నిజరూప దర్శనం నేడు భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు ఆలయ చైర్మన్ చిన్న కృష్ణయ్య ఈవో పురేంద్ర కుమారులు తెలిపారు. నేడు అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం నాడు ఉదయం 6 గంటల నుండి మహా పూర్ణహుతి సహస్ర ఘట్టాలకు కలశ పూజ శ్రీ జోగులాంబ అమ్మవారి నిజరూప దర్శనం సహస్ర ఘట్టాభిషేకం అనంతరం సాయంత్రం నాలుగు గంటలకు శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వాళ్ళ కళ్యాణోత్సవం అనంతరం ధ్వజ అవరోహణం తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం అష్టాదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠంగా అల్లంపూర్ పుణ్యక్షేత్రంలోని విరాజిల్లుతున్న శ్రీ జోగులాంబ దేవి అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా అల్లంపూర్ పుణ్యక్షేత్రమైన దక్షిణ కాశీగా పిలవబడే బాల బ్రహ్మేశ్వర స్వామి పుణ్యక్షేత్రంలో వెలసిన అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారని ఆలయ అర్చకులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని ఏకైక శక్తిపీఠంగా విరాజిల్లుతున్న శ్రీ జోగులాంబ దేవి అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలకు వివిధ దూర ప్రాంతాల నుండి వేలాదిమందిగా తల్లి వస్తున్న భక్తులు అమ్మవారి బ్రహ్మోత్సవాలలో పాల్గొని అమ్మవారిని దర్శించుకోవడం ఎంతో పుణ్యాపలమని నమ్మకం. వివిధ రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్ కర్ణాటక తెలంగాణ రాష్ట్రాల నుండి వేలాదిమందిగా ప్రతి సంవత్సరం అమ్మవారి నిజరూప దర్శనాన్ని దర్శించుకోవడానికి వస్తున్నారని కలుశాలతో అమ్మవారి దర్శనానికి పెద్ద ఎత్తున మహిళలు దర్శించుకుని వారు అనుకున్న కోరికలను నెరవేర్చాలని తాపత్రయంతో భక్తులు అమ్మవారికి కలుశాలను తలపై ఉంచుకొని పవిత్ర జల గంగాలతో అమ్మవారికి సమర్పించడం అనివార్యం. ప్రతి సంవత్సరం అమ్మవారి నిజరూప దర్శనానికి అల్లంపూర్ పట్టణంతో పాటు పలు గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు కలుశాలతో భక్తులు తలపై ఉంచుకొని పవిత్ర భక్తితో పలు పురవీధుల నుండి అమ్మవారిని స్మరించుకుంటూ పెద్ద ఎత్తున అలంపూర్ పట్టణ కేంద్రంలో నిజరూప దర్శనం ఉండడంతో అమ్మవారిని కాలుష్యంలో పవిత్ర జలగంధంతో అమ్మవారికి సమర్పించడం ఎంతో పుణ్యఫలంగా భక్తులు భావిస్తున్నారు. అమ్మవారి నిజరూప దర్శనం చేసుకోవడానికి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ఆలయ పాలకమండలి అధికారులు ప్రత్యేక ఏర్పాట్లను చేశారు.

# రెడ్ క్రాస్‌కు చేయూతనివ్వాలి : జిల్లా కలెక్టర్ రవి నాయక్



**పాలమూరు మేజర్‌న్యూస్:** రెడ్‌క్రాస్‌కు ప్రతిఒక్కరూ చేయూత నివ్వాలని జిల్లా కలెక్టర్,రెడ్ క్రాస్ అధ్యక్షులు జి.రవి నాయక్ అన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి తో కలిసి మహబూబ్ నగర్ జెడ్ పి టి సి వెంకటేశ్వర మ్మ రవీందర్ రెడ్డి మంగళవారం రెడ్ క్రాస్ సన్నిధి ఆశ్రమానికి రూ.లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సన్నిధి ఆశ్రమానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి లక్ష. రూపాయల విరాళం అందజేసిన జెడ్‌పిటిసి దపంతు లను అభినందించారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ డాక్టర్ అంబటి నట రాజు, వైస్ చైర్మన్ డాక్టర్ శామ్యూల్, రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యులు లయన్ రమణయ్య పాల్గొన్నారు.

# ప్రాథమిక వ్యవసాయ బ్యాంకులో తక్కువ వడ్డీకి రుణాలు

**: పి.ఎ.సిఎస్ చైర్మన్ నర్సింహ**



**మద్దూరు మేజర్ న్యూస్ :** ప్రాథమిక వ్యవసాయ బ్యాంకులో తక్కువ వడ్డీతో రుణాలు ఇస్తము అని మంగళవారము రోజు మద్దూరు పిఎ సి యస్ బ్యాంకులో 12 మంధి డైరెక్టర్ల తో రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు విద్య, గృహం వ్యవసాయ రైతులకు, డిపాజిట్ల పైన, బంగారపు ఆభరణాల పైన 83 పైసల కే వడ్డీ ఉంటుందని, పిఎసిఎస్ ప్రసిడెంట్ నరసింహ బ్యాంకు మేనేజర్ నీయాజ్ సెక్రెటరీ భాస్కర్ గౌడ్ తెలిపారు, ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక

సూర్య
www.suryaa.com

లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

వనపర్తి జిల్లా : కొత్తకోట, మదనాపురం, ఆత్మకూర్, అమరచింత, పెబ్బేర్ రూరల్, ఖిల్లాఘణపురం, ఏదుల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

9948271112,
7702532903